
# ఇళ్ల గుర్తింపు తర్వాతనే సర్వే ఉంటుంది



16లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 8, నవంబర్ 2024 16 పేజీలు

# వర్ధన్నపేటలో రూ.52.34 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..



2 లో..

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హన్మకొండ బ్యూరో , ప్రభాత వార్త :** రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం రాయపర్తి లో, వర్ధన్నపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్ రామచంద్రనాయక్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి సుమారు రూ. 52.34 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామం నుండి అన్నారం షరీఫ్ వరకు 7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన సభ వద్ద టుమారో 50.84 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. అందులో అమృత్ 2.0 పథకం కింద 34.08 కోట్ల రూపాయల వ్యయంతో వర్ధన్నపేట మంచినీటి సరఫరా ప్రాజెక్ట్ పనులను ప్రారంభించారు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పేరుతో ఫేక్ మెసేజ్‌లు



2లో..

మోసపూరితమైన మెసేజ్ లకు స్పందించవద్దన్న కలెక్టర్ దివాకర టి. ఎస్.

**ములుగు జిల్లా ప్రభాతవార్త:** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్ల యత్నిస్తున్నారు.కలెక్టర్ దివాకర టి. ఎస్. పేరు,ఫొటోతో ఫేస్ బుక్ ఐడీని సృష్టించి సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే వారి ఖాతాలకు ఫ్రెండ్ రిక్వెస్టు పంపిస్తున్నారు.



రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

## రైతులకు మద్దతు ధర చెల్లించేందుకే కొనుగోలు కేంద్రాలు

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త : రైతులకు కనీస మద్దతు ధర చెల్లించేందుకు సీసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం కాటారం మండలం, కాటారం గ్రామంలో సీసిఐ ఆధ్వర్యంలో మీనాక్షి ఆగ్రో కాటన్ కాటన్ మిల్లును ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.

16లో..

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

9,10తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



16 లో..

# వర్ధన్నపేట లో రూ. 52.34 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..







మొదటిపేజీ తరువాయి

ఎల్లందా నుండి జగ్గయ్య గూడెం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులకు, చెన్నారం నుండి ఆశాలపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులకు, సి ఎస్ ఆర్ కింద వర్ధన్నపేట సిహెచ్ సి హాస్పిటల్ అభివృద్ధి పనులకు, చెన్నారం నుండి పంథిని అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమని కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారని, గత పదేళ్లలో జరగని అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 11 నెలల్లో చేసి చూపించామన్నారు. చెప్పిన అంశాలతో పాటు చెప్పనిఅనేక కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో 7.19 లక్షల కోట్ల అప్పు ఉన్నను మంత్రి సారధ్యంలో దృఢ సంకల్పంతో ఎలాంటి రాజకీయ స్వార్థం లేకుండా రైతునే రాజు చేయాలని సంకల్పంతో అర్హులైన రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, 27 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, ఇంకనూ మిగిలి ఉన్న రూ. 13 వేల కోట్లు డిసెంబర్ చివరిలోగా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని దానికి తోడుగా అర్హులైన మరో రెండు మూడు వందల మంది రైతులను రుణమాఫీ చేస్తామన్నారు. రైతు బంధును కూడా ప్రభుత్వం త్వరలోనే అర్హులకు అందజేస్తుందని మంత్రి తెలిపారు. గడిచిన 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో లక్ష 52 వేల ఇల్లు మంజూరు కాగా 87



మాత్రమే నిర్మించారని మిగిలిన 65 వేల ఇల్లు మొండి గోడలతో అసంపూర్తిగా నిర్మాణం చేశారని, వాటిని ఇందిరమ్మ ప్రభుత్వం తర్వాత నిర్మించి అర్హులకు అందజేయడం జరిగిందన్నారు. 20 లక్షల గృహాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అందులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నిర్మించి నిష్పక్షపాతంగా పారదర్శకంగా గ్రామసభల ద్వారా అర్హులకు అందజేస్తామన్నారు. సన్న రకం వడ్లకు రైతులకు క్వింటాలు 500 రూపాయలు చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. త్వరలో ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డులు అందజేస్తామని ప్రభుత్వ ప్రతి సంక్షేమ ఫలాలు ఆ కార్డు ఆధారంగానే అందజేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నాను ఇచ్చిన హామీల్లో కొన్నింటిని అమలు చేశామని మిగిలిన వాటిని కూడా తూచా తప్పకుండా వేరుస్తామని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక వర్ధన్నపేట శాసనసభ్యులు కోరిన విధంగా చెరువు బండ్, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 200 మంది ఔట్ పేషెంట్ వస్తారని కోరిన మేరకు హాస్పిటల్ అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నియమింపబడిన వర్ధన్నపెట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నలుగురి వెంకటయ్య, ఉపాధ్యక్షులు కార్యవర్గ



సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించి మంత్రి, ఎమ్మెల్యేలు సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఆసరాగా ఉంటూ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలను 40 శాతం పెంచామన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో అధిక తండాలు ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య మాట్లాడుతూ తాను డాక్టర్ గా పనిచేసిన వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 200 మంది అవుట్ పేషెంట్ వస్తారని, 24 గంటలు ఆసుపత్రి పని చేసేలా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం అభివృద్ధి పనుల ద్వారా నగరానికి మంచినీటి సమస్య తీరుతుందని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్న మామునూరు ఎయిర్పోర్ట్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత అభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి పొంగులేటి విశేష కృషి కారణంగా త్వరలో ఏర్పోర్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్రావు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పంచాయతీరాజ్ , మిషన్ భగీరథ, నీటిపారుదల, వైద్య ఆరోగ్య సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో ఫేక్ మెసేజ్‌లు

వారు అక్సెప్ట్ చేసి నఅనంతరం మెస్సెంజర్ లో మెసేజ్ లు పలువురికి మేసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ దివాకర టి.ఎస్. తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండని తెలిపారు. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

## సమాజంలో నేర ప్రవృత్తి కట్టడికి చర్యలు

క్రైమ్ ఖమ్మం నవంబర్ 7 ప్రభాతవార్త:

సమాజంలో పెరిగిపోయిన నేర ప్రవృత్తి కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్ తెలిపారు, అత్యవసర పరిస్థితుల్లో ప్రధానంగా మహిళలు బాలికలు విద్యాలయాల్లో నిర్దేశించిన ప్రదేశాల్లో ఒంటరిగా ఉన్న సందర్భంలో పోలీస్ సహకారం తీసుకోవాలని సూచించారు, దొంగతనాలు అనుమానస్పద మరణాలు మహిళలపై వేధింపులు రోడ్డు రోడ్డు ప్రమాదాల కేసుల్లో పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు, కొంతమంది వ్యక్తులు డయల్ హండ్రెడ్ విషయాల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల అనవసర కాల్స్ చేసి సమయాన్ని వృధా చేసుకోవద్దని హితవు పలికారు,



## రహదారి లేక, వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న గిరిజనులు

### అత్యవసర వైద్యం అందాలంటే జట్టి కట్టాల్సిందే

### అటవీశాఖ అనుమతులు లేక మధ్యలోనే నిలిచిపోయిన రహదారి పనులు

పినపాక, ప్రభాతవార్త

మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామమైన ఉమేష్ చంద్ర నగర్ కు సరైన రహదారి సౌకర్యం లేక స్థానిక గిరిజన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వస్తే చాలు స్థానిక గిరిజనులు వారి నిత్య అవసరాల కోసం బయటికి రావాలంటే కనీసం ద్విచక్ర వాహనంలో కూడా రాలేని పరిస్థితిలో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రహదారి మార్గం సరిగ్గా లేకపోవడంతో బుధవారం తెల్లవారు జామున గ్రామానికి చెందిన మడివి రామకృష్ణ భార్య మడివి అడిమి అనే గర్భిణీ మహిళ ప్రసవం కోసం జానంపేట ప్రాథమిక వైద్యశాలకు వెళ్ల క్రమంలో మార్గమధ్యంలోనే ప్రసవించింది. బుధవారం తెల్లవారు జామునే ఆమెకు నొప్పులు ఎక్కువ కావడంతో వైద్య సేవలు అందించే క్రమంలో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడం జరిగింది. సమయానికి 108 వాహనం వచ్చినప్పటికీ గ్రామంలోకి వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరం అవతల వాహనం ఆగిపోవాల్సి వచ్చింది. వాహన వద్దకు తీసుకోవడానికి ఎటువంటి సౌకర్యం లేకపోవడంతో నెలలు నిండిన గర్భిణీ మహిళను ఇద్దరు వ్యక్తుల సహాయంతో జట్టి కట్టుకొని తీసుకొని వెళ్తున్న క్రమంలో బాధిత మహిళ మార్గమధ్యంలోనే ప్రసవించింది. మెరుగైన వైద్య సేవల నిమిత్తం మాతా, శిశువులను జానంపేట ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు తరలించగా వారికి వైద్యులు వైద్యసేవలను అందించారు. ఏటువంటి అత్యవసర అత్యవసర వైద్య సేవలు కావాలన్నా ద్విచక్ర వాహనం లేదా జెట్టి కట్టుకునే సమీపంలో ఉన్న ప్రభుత్వ వైద్యాశాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని స్థానిక గిరిజనులు వాపోతున్నారు. ప్రజలు ప్రతిరోజు గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడానికి కనీసం ఆశా వర్కర్ కూడా లేకపోవడం ఒక కారణం అయితే, స్థానిక గిరిజనులకు వైద్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయిలో అవగాహన లేక, నాటువైద్యం ఆసక్తి ఉండటం మరో కారణం అని చెప్పొచ్చు. గత ప్రభుత్వం హయంలో ఏజెన్సీ ప్రత్యేక నిధులతో (ళీగి ళీదీనీ) టీ కొత్తగూడం గ్రామం నుంచి దుగునేపల్లి గ్రామానికి మధ్యలో సుమారు 6 కిలోమీటర్లు రహదారి నిర్మాణం కోసం సుమారు 7 కోట్ల రూపాయల ఏజెన్సీ అభివృద్ధి నిధులు మంజూరు అయ్యాయి. రహదారి పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్ టీ కొత్తగూడెం నుంచి కొంతవరకు రహదారి పనులు చేపట్టి అదేవిధంగా దుగినేపల్లి నుంచి కొంతమేరకు పనులను చేపట్టినప్పటికీ రహదారి మధ్యలో కొంత భూభాగం ఆదివాసీ గ్రామం అయినా ఉమేష్ చంద్ర నగర్ గ్రామం వెళ్లే సమీపంలో రిజర్వుడ్ ఫారెస్ట్ (అటవిశాఖ) పరిధిలో ఉండటం కారణంగా అనాడు అటవీ శాఖ నుంచి



ఎటువంటి అనుమతులు అధికారికంగా లేకపోవడం కారణంగా రహదారి పనులను కాంట్రాక్టర్ వదిలి వేయడంతో నిర్మాణం పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు వెంటవెంటనే రావడంతో నిధులు మంజూరు కాకపోవడం, సంబంధిత అధికారులు అటవీశాఖ నుంచి అనుమతులు తీసుకోపోవడం వలన రహదారి పనులు పూర్తిగా మరుగునపడ్డాయి. పోలీస్ శాఖ, పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి గ్రామాలలో ఆదివాసీ గిరిజన ప్రజలకు సాగునీరు, విద్యుత్ సౌకర్యాలు లాంటి మౌలిక వసతులు కల్పించినప్పటికీ సరైన రహదారి మార్గం లేక అత్యవసర సేవలను వారు అందుకోలేక పోతున్నారు. జిల్లా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ఆగిపోయిన రహదారి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, తమ గ్రామ ప్రజలకు విద్య, వైద్యంతో పాటు అత్యవసర సేవలను కల్పించాలని, స్థానికంగా వైద్య సిబ్బందిని నియమించాలని ఆదివాసీలు అధికారులను వేడుకుంటున్నారు.

## నేడు ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాలకు వేలం పాట

*కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసులలో పూటుటబడ్డ వాహనాలకు నేడు ఉదయం 11గంటలకు కాటారం ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ బి.కిష్టయ్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ధరావతుగా 50శాతం సొమ్మును ముందస్తుగా చెల్లించాలని, మిగిలిన సొమ్మును వాహనం పొందిన తరువాత వెంటనే చెల్లించాలని తెలిపారు. తక్కు వాహనాలను కట్ చేసిన తరువాత మాత్రమే తీసుకోవాలన్నారు. వేలంలో వాహనాలు తీసుకున్న వారు జిఎస్టీ కూడా చెల్లించాలని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ ఎస్సై బి.కిష్టయ్య తెలిపారు.

## పిజీటి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

*మహాముత్తారం, నవంబర్ 7, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడు మోడల్ పాఠశాలలో గంటల ప్రాతిపదికన పని చేయుటకు పిజిటి ఇంగ్లీష్, పిజిటి జువాలజీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ భూక్య రవి, వైస్ ప్రిన్సిపాల్ శరీఫ్ ప్రకటనలో పేర్కొన్నారు. గరిష్ట వేతనం రూ.18,200/-, అర్హతలు ఎమ్మెస్సీ, బిఈడి పాస్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. అదేవిధంగా 11వ తేదీ సోమవారం ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో డెమోకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ భూక్య రవి తెలిపారు.

## జాతీయ సెమినార్‌కు కదిలిన ఎంసిపిఐ(యు) శ్రేణులు

*నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త*



హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో గురువారం నిర్వహిస్తున్న జాతీయ సెమినార్‌కు నర్సంపేట మండలం మాదన్నపేట, రాజపల్లె, నాగూర్లపల్లె గ్రామాల నుండి ఎంసిపిఐయు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,మతోన్మాద ఫాసిస్టు కార్పొరేట్ శక్తుల ప్రమాదం,కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై నిర్వహిస్తున్న జాతీయ సెమినార్‌కు నర్సంపేట మండలం మాదన్నపేట నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు.అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సెమినార్‌కు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, ఏఐఎఫ్టిఎస్ విద్యార్థి సంఘం డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు,సుధా, అనుమాల రమేష్, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, గుర్రం రవి, వక్కల రాజమౌళి, కేశెట్టి శ్రీనివాస్, కొప్పుల సమ్మక్క, కేశెట్టి అనసూర్య, దండు సమ్మయ్య సూరయ్య, ఉప్పుల పద్మ, చంద్రమౌళి తదితరులు తరలివెళ్లారు.

## హైదరాబాద్‌కు బయలుదేరిన ఎంసిపిఐయు నాయకులు

*దుగ్గొండి, నవంబర్ 7, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లో జరుగు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సెమినార్‌కు మండలంలోని గిర్నిబావి నుండి ఎంసిపిఐయు నాయకులు వాహనంలో బయలుదేరి వెళ్లారు.ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు మాట్లాడుతూ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. నాయకులు రాజాసాహెబ్, గీసపాక కొమురయ్య పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుంది

**-రెడ్డిగాండ్ల సామాజిక వర్గాన్ని న్యాయపరంగా కృషి చేస్తా..**

**-ప్రకాష్ రెడ్డి సన్మాన సభలో మంత్రి శ్రీధర్‌బాబు**

*కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం రెడ్డిగాండ్ల సంఘం ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి సన్మాన సభ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెడ్డిగాండ్ల కులస్థులు ఎన్నోఏండ్లుగా తమ కుటుంబానికి, పార్టీకి అండగా నిలిచారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రెడ్డిగాండ్ల సామాజిక వర్గానికి చెందిన వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా ఐత ప్రకాష్ రెడ్డిని నియమించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఖచ్చితంగా తగిన గుర్తింపు పొందేలా చూడడం తమ అభిమతమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతానికి చెందిన రెడ్డిగాండ్ల కులస్థులు పూర్వం తమ కులవృత్తి ఆధారంగా బలహీన వర్గాల జాబితాలో చేర్చమని శాస్త్రీయబద్ధంగా కోరుతున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇట్టి అంశాన్ని న్యాయపరంగా తీసుకెళ్లాలని కోరగా పలు కారణాలతో నిలిచిపోయిందన్నారు. కావున త్వరలో న్యాయపరంగా రెడ్డిగాండ్ల సామాజిక వర్గానికి పూర్తిస్థాయి పరిష్కారం అయ్యేలా చూడడం జరుగతుందని మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. అనంతరం ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన ఐత ప్రకాష్ రెడ్డిన ఘనంగా సన్మానించారు. అంతకముందు కాటారం మండలకేంద్రంలో శ్రీపాదకాలనీలో ఏర్పాటు చేసిన కమాన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఉప్పల్ కార్పోరేటర్ కిరణ్ రెడ్డి, నిర్వహణ కమిటీ కన్వీనర్ వేమునూరి ప్రభాకర్ రెడ్డి, చల్ల జక్కిరెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, కుంభం స్వప్న, ఐత రాజిరెడ్డి, చల్ల తిరుపతి రెడ్డి, తెప్పెల దేవేందర్ రెడ్డి, తెప్పెల ప్రభాకర్ రెడ్డి, కామిడి వెంకట్ రెడ్డి, తోటపెల్లి ప్రశాంత్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, ఐత శకుంతల, పద్మ, తాళ్ల లక్ష్మీ, రెడ్డిగాండ్ల కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జయముఖిలో ఘనంగా టెక్నోజిట్స్ వేడుకలు

*చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త*




స్థానిక నర్సంపేట జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇండియన్ సొసైటీ పర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జయముఖి స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగే టెక్నోజిట్స్ 202 వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.ఇందుకు ముఖ్య అతిథిగా జయముకి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జానకి కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్ రెడ్డి, కళాశాల విభాగ అధిపతులు, కన్వీనర్ ప్రొఫెసన్ రామకృష్ణ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ప్రోజెక్టులను తయారు చేయాలన్నారు.వివిధ కార్యక్రమాంలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సృజనాత్మక బయటపడుతుందని తెలియజేశారు.క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు అభివృద్ధికి తోహదపడుతున్నాయని అన్నారు.అనంతరం విద్యార్థులు పలు ఎక్జిబిట్స్,పేపర్ ప్రెసెంటషన్, క్విజ్, బస్ స్మాష్, కోడ్ హ్యాకర్, పిక్చర్ విశ్వలిజషన్, కోడ్ ఫెజ్జిల్,వివిధ విభాగాల ప్రాజెక్ట్ ఎక్స్పోలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు, డీఎన్ అకడమిక్ హమీద్‌పాషా, సియస్ఈహెడ్ డాక్టర్ జోసెమేరీ, దాటాసైన్స్ హెడ్ డాక్టర్ గౌతమి, సియస్ఎమ్ ప్రొఫెసర్ వరుణ్, డాక్టర్ జవహర్, కన్వీనర్ ప్రొఫెసర్ రామకృష్ణ రెడ్డి, పున్నం చందర్, విష్ణు, టిపిఓ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు ఆరోగ్య శిబిరం

*చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త*

మండల కేంద్రం చెన్నారావుపేటలో వయోవృద్ధులకు గురువారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ప్రతి నెల మొదటి గురువారం నిర్వహించే హెల్త్ క్యాంప్లో భాగంగా మండల వైధ్యాధికారి సరోజ ఆధ్వర్యంలో వయోవృద్ధులను పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సరోజ మాట్లాడుతూ వయోవృదులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకొని మందులు వాడాలన్నారు.వారికోసం ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులో ఉన్నందున వాటిని వినియోగించుకోవాలన్నారు .ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ క్లబ్ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్యతో పాటు సిహెచ్ఓ భద్రయ్య సూపర్వైజర్లు రామ్యల్, సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు




## కనకదుర్గ వైన్స్ ఎదుట మృతుని బంధువుల ఆందోళన

**-హామి మేరకు నగదు ఇవ్వలేదని ఆరోపణ**

*బయ్యారం,నవంబర్12,ప్రభాతవార్త:*



మండలకేంద్రంలోని కనకదుర్గ వైన్స్ షాపు ఎదుట గత రెండు సంవత్సరాల క్రితం మండలంలోని సంతులాల్‌పోడు తండాకు చెందిన బానోత్ ప్రేమ్‌కుమార్ సిండికేట్ వైన్‌షాపుల్లో పనిచేస్తూ గత 2022ఫిబ్రవరి 23న రోడ్డుప్రమాదంలో మరణించడంతో దీంతో సిండికెట్ వైన్స్ నిర్వహకులు మృతుని మరణానికి వెలకట్టి లక్షన్నర ఇస్తామని ఇవ్వకపోవడంతో గురువారం మృతుని బార్య, బంధువులు ధర్నాకు దిగారు. మృతుని బార్య రాజేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం తన భర్త చనిపోయిన రోజు రూ.50వేలు ఇచ్చారని మిగతావి తర్వాత ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్నారు. తమకు ఇస్తామన్న లక్ష రూపాయలు వెంటనే ఇవ్వాలేని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆందోళనను విరమింపజేశారు.

-కనకదుర్గ వైన్‌షాపు గుమస్థ కత్తి జంపన్న:

వివరణ కోరగా గతంలో ఉన్న వైన్‌షాపుల్లో పనిచేసిన మృతుడు ప్రేమ్‌కుమార్ కుటుంబానికి రూ.50వేలు ఇచ్చామని ఆనాడు ఉన్న సిండికేట్ వైన్ యాజమాన్యం ఇప్పుడు లేరని మృతుని బంధువులు ఆ సమయంలో వస్తే న్యాయం చేసేవారమని ఇప్పుడు పాత వైన్‌షాపుల వారు లేరని తెలిపారు.

## సిపిఐపార్టి శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

*గార్ల, నవంబర్7 ప్రభాతవార్త:*

నిత్యం ప్రజల మద్యలో ఉంటు ప్రజాసమస్యల పరిష్కారంలో అనేక ఉద్యమాలు నిర్వహించి 100సంవత్సరాల గొప్పచరిత్ర కలిగిన భారతకమ్యూనిస్టు(సిపిఐ) శతాబ్దిఉత్సవాలలో అత్యధజకంగా పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి బి. విజయసారథి అన్నారు. శతాబ్ది ఉత్సవాలను పురస్కరించి మండలంలో నిర్వమించిన పార్టి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదప్రజలకు ఆనాటి నుండి నేటి వరకు అండగా ఉంటు పోరాటాలు సాగించిన పార్టిఅని, రానున్న స్థానిక ఎన్నికల్లో సిపిఐ పార్టిని ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రతి కార్యకర్త సభ్యత్వంను రెన్యువల్ చేసుకోవాలని, పార్టి బలోపేతానికి కార్యకర్తలు తమవంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, వెంకటనర్సమ్మ, దార్లనగేష్, నాగరాజు, రమేష్, వీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, చిరంజీవి, నాయకులు, తదితరులున్నారు.

# కాటారం వార్త

## ఐటిఐ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన

కాటారం,ప్రభాతవార్త నవంబర్ 7



కాటారం మండలకేంద్రంలో నిర్మించనున్న ఐటీఐ కళాశాల నిర్మాణ స్థలాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టిజి ఐఐసి) మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిర్మాణ ప్రణాళికలు, మౌలిక సదుపాయాల అమలు పద్ధతులు మరియు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. కాలేజీ నిర్మాణం పటిష్టంగా, నాణ్యత ప్రమాణాలతో విద్యార్థులకు అత్యాధునిక సదుపాయాలు, శిక్షణా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే దేశ చరిత్రలో నిలిచిపోతుంది

### కాంగ్రెస్ పార్టీ( దళిత విభాగం) చైర్మన్ దండు రమేష్

మల్హర్ రావు, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం దేశ చరిత్రలో నిలిచే విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బిసి గణన" నిన్నటి నుండి ప్రారంభించడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు "కామారెడ్డి బిసి డిక్లరేషన్" కు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్,ప్రస్తుత రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా బిసి గణన చేయడం జరుగుతుందని జిల్లా చైర్మన్ కాంగ్రెస్ పార్టీ (దళిత) విభాగం చైర్మన్ దండు రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిసి లకు రిజర్వేషన్లు 18 శాతం నుండి 42 శాతం పెంచడం కోసం బిసి గణన చేపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు, ఎన్యుమరేటర్లు సహకరించాలని ఆయన కోరారు. సర్వే నిర్వహిస్తున్న ఏన్యుమరేటర్ల ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమానితో కలిసి వారి వివరాలు (75 ప్రశ్నకు సమాధానాలు) యజమానిని నుండి తీసుకుని రావలసిందిగా కోరారు. కానీ నిన్న జయశంకర్ జిల్లాలో జరిగిన సర్వేలో దీనికి విరుద్ధంగా చాలా గ్రామాల్లో ఎన్యుమరేటర్లు మరియు సర్వే సిబ్బంది వారికి కేటాయించిన ఏరియాలో ఒక దగ్గర కూర్చుని ఆ ఏరియకు సంభందించిన ఒకరిద్దరిని పిలుచుకుని,సిబ్బంది దగ్గర ఉన్న జాబితాలోని పెర్లు చదువుతూ వారి వివరాలను ఆ ఒకరిద్దరిని నుండి అడిగి నమోదు చేసుకుంటున్నారని, నేరుగా ఇంటి యజమానిని అడగాల్సి న వివరాలు ఆ వాడలో ఉన్నవారిని అడగడం వలన తప్పుడు సమాచారం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి కావు నముఖ్యంగా కులం విషయంలో తప్పులు ద్రొల్లే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి అలాంటి తప్పుడు సమాచారం నమోదైతే భవిష్యత్తులో బిసి లకు రాజకీయంగా,విద్యా పరంగా,ఉద్యోగాల పరంగా,చట్ట సభల్లో రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరుగుతుందని బిసి గణన సవ్యంగా నిర్వహించాలని దండు రమేష్ కోరారు. కార్యకర్తలు, ప్రజలు మీ మీ గ్రామాల్లో, ఏరియాల్లో బిసి గణన సర్వే జరుగుతున్న సమయంలో విధిగా పాల్గొని ఎన్యుమరేటర్లకు సహకరించాలని అలాగే ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పర్యవేక్షించాల్సి న అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని కోరారు.

## ఎలాంటి అవకతవకలు లేకుండా సమగ్ర సర్వే నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మల్హర్‌రావు, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వే వివరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో ముందు ఇళ్ల గుర్తింపు తర్వాతే సర్వే ఉంటుందని, ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గ్రామంలోని కటకం శ్రీనివాస్ ఇంటిలో చేస్తున్న సేకరణ ప్రక్రియను తనిఖీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే జిల్లాలో బుధ వారం ప్రారంభమైందని, ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారని ప్రజలు సహకరించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు ఇళ్ల గుర్తింపు ప్రక్రియ చేపట్టి సర్వే స్టిక్కరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లకు సర్వే చేయాల్సి న ఇళ్లను కేటాయించామని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉదయం తరగతులు బోధించి మధ్యాహ్నం తర్వాత సర్వేలో పాల్గొననున్నారని అన్నారు. జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలు, ఒక మున్సిపాలిటీల పరిధిలోని ఇండ్లను ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో 150 ఎన్యుమరేషన్ బ్లాకులు ఉన్నాయని, బుధవారం వరకు 68 ఇండ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన ఇండ్లు సర్వే నేటితో పూర్తి అవుతుందని తెలిపారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో గణన ప్రక్రియ ప్రారంభం అయినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ముందుగా కుటుంబాలు, గృహాల సంఖ్య వంటి వివరాల సేకరణకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు 933 ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ)లను గుర్తించామని తెలిపారు. సర్వే తదుపరి డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన కంప్యూటర్లు అందుబాటులో ఉంచుకోవడం తో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ను సిద్ధం చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన కంప్యూటర్లు ప్రభుత్వ కార్యాలయాలు నుండి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ శ్యామ్ సుందర్, సూపర్ వైజర్ కమల, ఎన్యుమరేటర్ శాంతి లత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన విద్యుత్ అధికారులు

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ మల్హార్ నాయక్ సంబంధిత అధికారులతో కలిసి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు విద్యుత్ శాఖ భూపాలపల్లి డిఈ పాపిరెడ్డి, కాటారం ఏడిఈ నాగరాజు, కాటారం ఏఈఈ బత్తిని మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం, టైం స్కేల్ అమలు చేయాలని వినతి

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



కేజీబివి జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూనియన్ అధ్యక్షురాలు చల్ల సునీత ఆధ్వర్యంలో గురువారం కాటారం మండలకేంద్రంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతిని అందించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం(మినిమమ్ టైం స్కేల్) గూర్చి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో యూనియన్ సభ్యులు విజయ, రాజేశ్వరి, నళిని, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కాటారం రేంజ్ అధికారి అసీఫ్ అలీ బదిలీ

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



అటవీ శాఖ కాటారం రేంజ్ అధికారి అసీఫ్ అలీ కుడ వరంగల్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు కాటారం రేంజ్ సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు. మహదేవపూర్ అటవీ శాఖ రేంజ్ అధికారి ఆర్.రవికి ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమంలో కాటారం రేంజ్ డిఆర్ఓ సురేందర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



అతిథి అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. కాటారం మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు హజరు కాగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ప్రధానంగా టీజీపీఎస్సీ ద్వారా నియమించబడే జూనియర్ లెక్చరర్ పోస్టులతో సంబంధం లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అతిథి అధ్యాపకులను కొనసాగిస్తూ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గౌరవ వేతనాన్ని పెంచుతూ, ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఎంటిఎస్ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈవిషయంపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మహదేవపూర్, భూపాలపల్లి కళాశాలకు చెందిన అతిథి అధ్యాపకులు సమ్మయ్య, కర్నాకర్, శైలజ, నాగలక్ష్మీ, పోచయ్య, పిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్‌లను కన్వర్షన్ చేయాలని మంత్రికి వినతి

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



విద్యుత్ సంస్థలోని ఆర్టిజన్‌లను కన్వర్షన్ చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు గురువారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ కమిటీ జయశంకర్ భూపాలపల్లి(టివిఏసి జేఏసీ) తరపున కో-చైర్మన్ లేతకారి రాజయ్య, కో-కన్వీనర్ కోసరి భాస్కర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈమేరకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందిస్తూ ఆర్టిజన్‌ల కన్వర్షన్‌పై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పినట్లు పేర్కొన్నారు. త్వరలోనే తీపి కబురు వింటారన్నారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు విద్యుత్ ఆర్టిజన్ జిల్లా జేఏసీ తరపున ప్రత్యేక కృతజ్ఞత దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తులసిగిరి సమ్మయ్య, చందా సతీష్, నారమల్ల రవి, ధనుష్, విద్యాసాగర్, సుధాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఆర్టీసీ రీజియన్ లో అప్పీల్ మేళ

**ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాలతో24 మంది కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన రీజినల్ మేనేజర్ డి విజయభాను కార్మిక కుటుంబాల్లో ఆనందోత్సాహాలే**



ప్రభాతవార్త బాలసముద్రం.

ఇటీవల ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి సజ్జనార్ ఒక సర్క్యులర్ ను విడుదల చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రీజియన్లలో ఉన్న అప్పీళ్లను నవంబర్ 2 నుండి నవంబర్ 5వ తేదీ లోపు క్లియర్ చేయాలని ఆరోజు నాటికి ఎటువంటి కేసులు పెండింగ్లో ఉండొద్దని ఒక సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. ఆ సర్క్యులర్ ను అనుసరించి వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్ లు తమ వద్ద ఉన్న అన్ని పెండింగ్ కేసులను క్లియర్ చేసినట్టు తెలుస్తుంది. ముఖ్యంగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను తన వద్ద ఉన్న పెండింగ్ కేసులు అన్నిటిని 99 శాతం కన్సిడర్ చేసి క్లియర్ చేసి అందరికీ తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలుస్తోంది. ఉద్యోగాలు పొందిన కార్మికులందరూ హర్షం వ్యక్తం చేశారు. వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను గారికి కి రుణపడి ఉంటామని ప్రభాతవార్త కి తెలియజేశారు. అప్పీళ్లలో ఉన్న 25 కేసులలో 24 మందికి తిరిగి ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉద్యోగాలు పొందిన కార్మికులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ రీజినల్ మేనేజర్ గారు తమ కుటుంబ సభ్యులను అప్పీల్ మేళాకు పిలిపించుకొని మంచి ప్రవర్తనతో మెలగాలని, విధులకు వచ్చేటప్పుడు ఎటువంటి టెన్షన్తో రావద్దని, చెడు అలవాట్లు ఉంటే మద్యం, గుట్కా, సిగరెట్టు తదితర చెడు అలవాట్లు ఉంటే మానుకోవాలని, అలాగే వారి కుటుంబ సభ్యులతో కూడా విధులకు వచ్చేటప్పుడు కుటుంబ సభ్యులు ఎటువంటి ఇబ్బంది పెట్టవద్దని, ఇటువంటి టెన్షన్కు గురి చేయవద్దని చెడు అలవాట్లు ఉంటే మాన్పించాలని, కుటుంబ సభ్యులకు హితబోధ చేసినట్లు ఉద్యోగులు తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా సంతోషం వ్యక్తం చేశారని తిరిగి ఉద్యోగం కల్పించి తమ కుటుంబాలలో వెలుగు నింపిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ గారికి కృతజ్ఞత తో ఉంటామని, ఆర్టీసీ సంస్థకు మేము రుణపడి ఉంటామని సత్ప్రవర్తనతో విధులు నిర్వహించి ఆర్టీసీని మరింత లాభాల బాటలో తీసుకురావడానికి తమవంతు కృషి చేస్తామని ఉద్యోగాలు పొందిన కార్మికులు ప్రభాతవార్తకు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులు రీజినల్ మేనేజర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# అక్రమ నిర్మాణాల పై చర్యలు లేవా..?

**టౌన్ ప్లానింగ్ అధికారులకే సవాళ్లుగా మారిన నిర్మాణాలు**
**ఇరుకైన వీధుల్లో యధేచ్ఛగా బడా నిర్మాణాలు పూర్తి**
**టీఎస్బీపాస్ చట్టాన్ని లెక్క చేయని యజమానులు**
**యజమానులకు సహకరిస్తున్న స్థానిక నేతలు**
**ఎల్ఆర్ఎస్ పర్యవేక్షణలో అధికారులు సిబ్బంది బిజీ**



ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ వరంగల్..

హనుమకొండ నగరాల్లో వందల సంఖ్యలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణాలు యజమానులు విచ్చలవిడిగా నిర్మిస్తున్నారు. స్థానిక నాయకుల అండ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో యజమానులు వారి ఇష్టానుసారంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు.. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 22, 25, 27, 28 డివిజన్ల పరిధిలో అడ్డు అదుపు లేకుండా స్థానిక నేతల అండదండలు.. టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఒకరిని చూసి ఒకరు పట్టుమని 10 ఫీట్లు కూడా లేని ఇరుకైన వీధి గల్లీలలో టి ఎస్ బి పాస్ నిబంధనలు పాటించకుండా కనీసం రోడ్డుకు అతి సమీపంలోనే సెట్ బ్యాక్ లేకపోవడం చౌరస్తా ప్రధాన రహదారిలో కొన్నిచోట్ల ఫుట్ పాత్ కనిపించకుండా నాలాలపైనే భవనాలు నిర్మిస్తున్నారు. అంతేకాకుండా అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా భవనాల పై పేక మేడల్లా అంతస్తులు అక్రమంగా నిర్మించి టీఎస్బీపాస్ నియమ నిబంధనలు పాటించకుండా యజమానులు ప్రధాన రహదారుల తో పాటు ఇరుకైన వీధుల్లో నిబంధనలకు విరుద్ధంగా భవిష్యత్తులో నగర అభివృద్ధికి ఆటంకం కలిగేలా బడా భవనాలను నిర్మించి బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులకే సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇటు స్థానిక కార్పొరేటర్లు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గి అక్రమ నిర్మాణాలను వదిలేసి కనిపించిన భవనాలను మాత్రమే పర్యవేక్షించి చేతులు దులుపుకుంటున్నారు. 22..27..28..25.. డివిజన్లలో అక్రమ నిర్మాణాలపై బల్దియాలో ఫిర్యాదులు అందించిన సంబంధిత అధికారులు సిబ్బంది స్పందించడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా 28 డివిజన్ పరిధిలోని విశ్వకర్మ వీధి లో ఇటీవలే నిర్మాణం పూర్తి కావస్తున్న మూడంతస్తుల భవనం ఇతర డివిజన్ కు చెందిన కార్పోరేటర్ కనుసన్నల్లో పూర్తవుతున్నట్లు సమాచారం. దీంతోపాటు పిన్న వారి వీధి జేపియన్ రోడ్, ఎఫ్టిఎల్ లో విచ్చలవిడిగా అక్రమ పెద్ద పెద్ద భవన నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. దీంతోపాటు 22..25 27 డివిజన్ల పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా పరిమితికి మించి అంతస్తుల్లో భవన నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానిక నాయ ుకులకు సంబంధిత అధిక ారులకు పెద్ద ఎత్తున ముడ ుపులు ముట్ట జెప్పుతున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస ్తున్నాయి.



గత కొంతకాలంగా పత్రికల ద్వారా ప్రచార మాధ్యమాలలో స్థానిక నాయ ుకులు అధికారులు కుమ ్మక్కయి అక్రమ కట్టడాలను ప్రోత ్సహిస్తున్నారని ఎన్ని కథనాలు వచ్చినా వాటిని బేఖాతర్ చేస్తు న్నారు. ఇప్పటికైనా బల్దియా కవి ుష ్నర్ , ఇన్చార్జి సిపి రవీంద్ర రడెకర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్‌కు సన్మానం

మంగపేట నవంబర్7, ప్రభాత వార్త,

గురువారం ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక సూచన మేరకు వివిధ కార్యక్రమాలకు వచ్చిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ని మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మైలా జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి మంగపేట మండలానికి రావడం సంతోషంగా ఉందని అన్నారు తాను గతంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా ఉన్నప్పుడు నాకు మంగపేట మండల యూత్ నాయకుల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకుల నుండి చాలా మద్దతు లభించేదని పార్టీలో కష్ట పడి పనిచేసిన వారికి కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని రాబోయే రోజుల్లో కూడా కష్ట పడ్డవారికి మంత్రి సీతక్క గారు గుర్తిస్తారని దానికి నాకు లభించిన ఈ అవకాశమే ఉదాహరణ అని అన్నారు రాబోయే రోజుల్లో కూడా ఎలాంటి ఎన్నికలు వచ్చిన అందరం కలిసి పని చేసి మంచి విజయాలు సాధించాలని రాబోయే రోజుల్లో మంగపేట మండలంలో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని దానికి సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను గడప గడపకు తీసుకెళ్ళి వారిలో చైతన్యం కలిగించే విధంగా మండల పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు,యూత్ నా యకులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# హన్మకొండలో చెకుముఖీ సైన్స్ టాలెంట్ టెస్ట్ 2024

హనుమకొండ ఎడ్యుకేషన్ .. ప్రభాత వార్త.



. జన విజ్ఞాన వేదిక తెలంగాణ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో సర్ సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చెకుముఖీ సైన్స్ టాలెంట్ టెస్ట్ 2024ను పలు పాఠశాలల్లో నిర్వహించినట్లు జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు కాజీపేట పురుషోత్తం తెలిపారు. ఈ సందర్భంగా పురుషోత్తం వివరాలు వెల్లడిస్తూ హనుమకొండ జిల్లాలోని 17 ప్రభుత్వ పాఠశాలలు గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ తో పాటు 34 ప్రైవేట్ పాఠశాల నుండి సుమారు 31 వేల మంది 8 ,9 ,10 తరగతి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఈనెల 21న పాఠశాల స్థాయిలో విజేతలకు మండల స్థాయి పోటీలను ప్రభుత్వ అభ్యసన పాఠశాల హనుమకొండలో నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయి విజేతలకు ఈనెల 28వ తేదీన జిల్లా స్థాయి పోటీలు శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ ఉనికిచర్లలో జరగనున్నాయన్నారు. జిల్లా స్థాయి విజేతలకు డిసెంబర్ 13 ,14 ,15 న రాష్ట్రస్థాయి పోటీలు అదిలాబాదులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి బిక్షపతి, హన్మకొండ మండల అధ్యక్షులు వి శ్రీనివాస్ పాల్గొన్నారు

# సర్వేలో దేశానికే ఐకాన్ గా తెలంగాణ

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే దేశానికే ఐకాన్ గా నిలుస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం కాజీపేట చౌరస్తా కూడలి వద్ద సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే పై ఎన్యుమరేటర్ల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. సర్వే చేపడుతుండగా ప్రజలందరూ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. సర్వే తో భవిష్యత్తులో ప్రజలకు ఎన్నో లాభాలు కలుగుతాయన్నారు. రాజకీయంగా ఆర్థికంగా.. ఇలా ఎన్నో విధాలుగా ఈ సర్వే దోహదపడుతుందన్నారు. మూడు రోజులపాటు ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేటర్లు స్టిక్కర్లను వేస్తారని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ఎక్కడ కూడా విస్మరించకుండా సమగ్ర వివరాల కోసం ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వస్తారన్నారు. ఏ కుటుంబమైన ఎక్కడికైనా వెళ్లిన కూడా తిరిగి వచ్చి సర్వే వివరాలను నమోదు చేయించుకోవాల న్నారు. సర్వే పైన ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. వారం రోజులుగా సర్వేపై విస్తృత ప్రచారాన్ని అధికార యంత్రాంగం నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ను రాష్ట్రంలో నిర్వహించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తో దేశంలోనే రాష్ట్రం ఐకాన్ గా ఉండాలని ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని అన్నారు. ఈ సర్వే గురించి తన చుట్టుపక్కల వారికి తెలియజేయాలని కోరారు.ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం లో చేపట్టిన ఈ సర్వే దేశానికి దిక్సూచిగా మారబోతుందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి కుటుంబం సర్వేలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో సగం గ్రామీణ ప్రాంతం తో పాటు మరో సగ భాగం పట్టణ ప్రాంతంగా మిళితమై ఉందని పేర్కొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2025 చేపట్టిన ఎన్నికల కమిషన్

**...1జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**..2024 నవంబర్ 09,10 తేదీలలో ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు...**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దివాకర. టి.ఎస్**



**ములుగు జిల్లా ప్రభాత వార్త,**1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి దివాకర. టి.ఎస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ 2025 కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ చేపట్టిందని 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు 29 అక్టోబర్ 2024 న జారీ చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై అక్షేపణలు, అభ్యంతరాలు తీసుకోవడ, 09, 10 నవంబర్ 2024 తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ డే లను నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ములుగు నియోజక వర్గానికి చెందిన ముసాయిదా ఓటరు జాబితాను జారీ చేయడం జరిగిందని, ముసాయిదాను పరిశీలించి 1 జనవరి 2025 నాటికి 18 సంవత్స రాలు పూర్తిచేసుకున్న అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేసు కునేలా అవకాశం కల్పించడం జరుగుతుందని,జాబితాలో తప్పొప్పుల సవరణ, పేర్లపై ఆక్షేపణలు, అభ్యంతరాలను తెలపడానికి 29 అక్టోబర్ 2024 నుండి 28 నవంబర్ 2024 వరకు గడువు ఇవ్వడం జరిగిందని, ఇందుకొరకు 09,10 నవంబర్ 2024 తేదీలలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపేయిన్ డేలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ లను నిర్వహించ డానికి సంబందిత బూత్ స్థాయి అధి కారులు వారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10.00 గంటల లోగా హాజరు కావాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తిచేసి లాజికల్ ఎర్రర్స్ లేకుండా చూడాలని,పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే ట్రాన్స్జెండార్, వికలాంగులు ఓటర్లుగా నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ లు, జర్నలిస్టులు, జ్యుడీషరి, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన వ్యక్తుల వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా బిఎల్ఓ సూపర్ వైజర్లు పరిశీలించి ధృవీకరించి, ధృవీకరణను సమర్పించా లన్నారు. ఈఆర్ఓ లు కనీసం 10 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలను ధృవీకరించుకోని జిల్లా ఎన్నికల అధికారిని ధృవీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిదిలోని విఐపిల వివరాలు జాబితా నుండి తొలగిపోకుండా సరిచూసుకొని ఈఆర్ఓ లు నిర్ధారించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# రంగవల్లి అక్క విజ్ఞాన కేంద్రం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*ములుగు, నవంబర్ 7, ప్రభాత వార్త :*

రంగవల్లి అక్క విజ్ఞాన కేంద్రం వాల్ పోస్టర్ ములుగు జిల్లా కేంద్రంలో గురువారం ఆవిష్కరించడం జరిగినది. అనంతరం పూర్వ పిడిఎస్ యు ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ కామ్రేడ్ రంగవెల్లి అక్క, అమరురాలై 25 సంవత్సరాలు కావస్తున్నది. ఉస్మానియా యూనివర్సిటీ ధ్రువతర ఉన్నత చదువులు చదివిన పిడిఎస్ యు విద్యార్థి ఉద్యమంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర రంగవల్లి అక్కకు ఉన్నది. రంగవల్లి అక్క ప్రజల కోసం జీవించడం ఆదర్శప్రాయం ప్రజల కోసం మరణించడం అజ రామారం అని ఆయన అన్నారు. కామ్రేడ్ రంగవెల్లక్క 25వ వర్ధంతి సందర్భంగా నవంబర్ 11న వేములవాడ నంది కామన్ వద్ద ఉదయం 10 గంటలకు రంగవల్లి విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం ఉంటుందని పూర్వ పిడిఎస్ యు ములుగు జిల్లా



అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. వేములవాడలో జరిగే విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని బిక్షపతి పిలుపునిచ్చారు వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అరుణోదయ రాష్ట్ర నాయకులు బుల్లెట్ వెంకన్న, పూర్వ పి డి ఎస్ యు జిల్లా నాయకులు పెండెం రాజేందర్, వైనాల రవి, దళిత బహుజన రైతుకుల సంఘం రాష్ట్ర నాయకులు జంగిలి రఘు, సారంగపాణి, కవిత, సారయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖో క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైన జంగాలపల్లి విద్యార్థిని

*ములుగు, నవంబర్ 7, ప్రభతవార్త :*



జిల్లాలోని ములుగు మండలం జంగాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అండర్ 17 ఖోఖో క్రిడాలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బుధవారం రోజున పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్ర స్ధాయి ఖోఖో క్రిడకు ఎంపికైన క్రీడాకారిణి రిషికను ఘనంగా సత్కరించారు. ఈనెల ఆరవ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన అండర్ 17 ఖోఖో బాలికల విభాగంలో ములుగు జిల్లాలోని జంగాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన తోమ్మిదోవ తరగతి విద్యార్థినీలు అజ్మీర రిషిక, గుగులోతు శివాని అనే ఇద్దరు అత్యంత ప్రతిభను కనపర్చారు. ఈ క్రీడలలో కఠోరమైన ప్రతిభను కనపర్చిన అజ్మీర రిషిక అనే క్రీడాకారిని రాష్ట్ర స్థాయి ఖోఖో జట్టుకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ములుగు మండల విద్యాధికారి శ్యామల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయికి క్రిడా జట్టుకు ఎంపికైన క్రీడాకారిని ఈనెల 8వ తేది నుండి 10వ తేదీ వరకు మూడు రోజులు ఖమ్మం జిల్లా కల్లూరు లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలలో పాల్గొంటుందని వ్యాయామ ఉపాధ్యాయులు గుండెబోయిన మల్లయ్య తెలిపారు. మారుమూల ప్రాంతాలలో విద్యు అభ్యసిస్తున్న విద్యార్థినీ అజ్మీర రిషిక ను పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, రమేష్, వీరభద్రయ్య, కృష్ణమూర్తి, అరుణకుమారి, పద్మలు అభినందించారు.

# గ్రంధాలయం గురించి ప్రజల్లో అవగాహన పెంచాలి

. ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్.

**మంగపేట నవంబర్ 7, ప్రభాత వార్త,** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనలతో గురువారం మంగపేట మండల కేంద్రం లోని గ్రంధాలయం



ను పరిశీలించి అవసరం అయ్యే ఏదైనా కూడా ఆ సమస్య ను తన ద్రుష్టి కి తీసుకొని రావాలని అదేవిధంగా రెగ్యులర్ గా వచ్చే పాటకులకు మంచినీటి సౌకర్యం కల్పించి విరామ సమయంలో టీ కూడా ఇవ్వాలి అని అన్నారు. అనంతరం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కి వెళ్లి ఇక్కడ వున్నా గ్రంధాలయం లో సుమారుగా 6000 వేల పుస్తకాలు అందుబాటులో వున్నాయని పోటీ పరీక్షలలో కావొచ్చు, మహమహుల చరిత్ర లు కావొచ్చు, అన్ని రకాల పుస్తకాలు వున్నాయని కావున ఈ యొక్క అవకాశం ను వినియోగించుకోవాలి అని అదేవిధంగా కళాశాల లోని సమస్య లపై రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్య కి పరిష్కారం అయ్యే విధంగా చూస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరామ్ రెడ్డి, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, అన్ని గ్రామాలలోనీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు తదితరులు హాజరయ్యారు...

# ములుగు వార్త

# ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటన లో కోరారు.సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు.ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించే స్టిక్కర్ల పై ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను నమోదు చేసి, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే చెసి 88, 071 ఇండ్లను గుర్తించి, 902 ఎన్యూమరేషన్ బ్లాక్ లలో 84, 757 ఇండ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించే స్టిక్కర్ల ను 96.24 పూర్తి చేయడం జరిగిందనీ ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.

# ..కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందలి

ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్



**మంగపేట నవంబర్ 7, ప్రభాత వార్త.** మంగపేట మండలం లో ని అన్ని గ్రామాలకు చెందిన లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మీ, షాదిముభారక్ చెక్కులను అందించారు. ముఖ్య అతిథిగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రావిచందర్ హాజరయ్యారు. రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గురువారం మంగపేట మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద రాష్ట్ర ప్రభుత్వం తరుపున అందించే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో ఒక లక్ష నూట పదహారు రూపాయల చెక్కులను మండలం లోనీ వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన 26 మందికి చెక్కులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జబ్బా రు మల్లేశ్వర్ రావు, ఆర్ ఐ శ్రీనివాస్ లతో పాటు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరామ్ రెడ్డి ,జిల్లా నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంగరలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**భీమదేవరపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పీవీ స్వగ్రామం వంగరలో వారి కొనుగోలు కేంద్రం అడిషనల్ డి ఆర్ డి ఓ సుదీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏ విధమైన ఇబ్బందులు కలవకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పద్మ ఏ ఈ ఓ ఏపీఎం దేవానందం సీసీ సతీష్ వివో ఎస్ కమిటీ సభ్యులు కమల కవిత రజిత రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# మినీ జాతర సమీపిస్తున్న మేడారం వైపు మోక్షం ఏది...?

రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ

అధికారుల కదిలకలే కానరాకుండా పోయే

ముందస్తు పనులు చేయాలనే పూజారులు జాతర తేదీలు ప్రకటించారు

అధికారులు ప్రతిపాదనలే .. కార్యరూపం దాల్చలేదు

*తాడ్వాయి, నవంబర్ 07, ప్రభాతవార్త:*

కోట్లాది మంది భక్తులకు వరాలు ఇచ్చే వరాల తల్లుల పండుగ సమీపిస్తుంది. మహాజాతర అనంతరం ఏడాదికి మినీ జాతర నిర్వహించడం జరుగుతుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జాతర నిర్వహిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ విషయం బయటకు వెల్లడి కావడంతో భక్తులు రోజు రోజుకు పెరుగుతున్నారు. ఆదివారమేకాకుండా బుధ, గురు వారాలు కూడా మేడారంలో ఇసుక పోస్తే రాలని విధంగా భక్తులు వస్తున్నారు. చిలకలగుట్ట, జంపన్నవాగుకు వెళ్లే రోడ్డు, గద్దెల నుండి ఊరిలోకి ప్రవేశించే రోడ్డు వాహనాలతో నిండి పోయి ఉంటాయి. గద్దెల ప్రాంతమంతా కాలు పెట్టడానికి సందు లేకుండా భక్తులు కిటకిటలాడుతారు. ఉదయం నుండి 10గంటల వరకు జన సందోహంతో గద్దెల ప్రాంతమంతా గాలి రాని చందంగా నెలకొంటుంది. ఒకొక్క సారి ఎండోమెంట్ అధికారులు పై అధికారుల ఆదేశాల మేరకు భక్తులు బాగా పెర గడంతో దైవ దర్శనానికి క్యూ లైన్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు సులువుగా వెళ్లి దైవ దర్శనం చేసుకునేందుకు వీలుగా ఉంటుంది. మినీ జాతర మిగిలింది ఇంకా రెండు నెలలే. అయినప్పటికీ అధికారులలో కదలికలే కానరావడం లేదు. పనులు చేయించాలనే తపనే లేకుండా పోయిందనే ఆరోపణలు వస్తున్నాయి. మినీ జాతర తేదీలను ముందుగా ప్రకటిస్తే అధికారులు ప



నులు ముందుస్తుగా చేస్తారని, సమ్మక్క, సారలమ్మ పూజారులు తేదీలను ఖరార్ చేశారు. ప్రభుత్వం కూడా ఈ విషయంపై దృష్టి ముందస్తుగా నిధులు మంజూరు చేస్తే అధికారులు పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుంది . పనులు కూడా నాణ్యతగా చేసేందుకు బాగుంటుందని భక్తులు అంటున్నారు. అధికారుల ప్రతిపాదనకు మాత్రం ఇంకా కార్య రూపం లేదు. జాతర పరిసరాలలోని గ్రామాల రోడ్లు కూడా అభివృద్ధి చేసినట్లయితే భక్తులకు సౌకర్యంగా ఉంటుంది. గద్దెల నుండి చిలకల గుట్ట వరకు రోడ్డు వెడల్పు చేయాలని పూజారులు పలు దఫాలుగా సమీక్షా సమావేశంలో తెలిపారు. అదే విధంగా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి గుట్టకు వెళ్లే వనం రోడ్డును వెడల్పు చే యాలని తెలిపారు. నార్లాపురం చివరి లోని చింతల క్రాస్ వద్ద ప్రైవేటు వాహనాల్లో వచ్చిన లక్షలాది మంది భక్తులు పోలాల్లో వాహనాలను పార్కింగ్ చేసుకుంటారు. అక్కడి వారికి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# గిరిజనులకు ఈ రోడ్డుతో అవస్థలు ఇంకెన్నాల్లో...?

రోడ్డు పనులను గాలికి వదిలిన కాంట్రాక్టర్

అధికారులు అండగా ఉంటే ఈ విధంగానే పనులు

కోట్ల రూపాయాలతో చేపట్టిన రోడ్డు పనులు వదిలేశారు

కంకర్ రాళ్ల నుండి వాహనాలు అదుపుతప్పి ప్రయాణికులకు గాయాలు

**తాడ్వాయి, నవంబర్ 07, ప్రభాతవార్త:** రిజనులకు ఈ రోడ్డుతో అవస్థలు ఇంకెన్నాల్లోనని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. అడవుల్లో ఉంటున్నందున నిత్యవసర పనులకు పస్రకు వస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు ప్రయాణికుల వాహనాలతో రద్దీగా ఉంటుంది. గిరిజనులు ఎన్నో ఏళ్లగా అవస్థలు పడుతూనే ఉన్నారు. మూడేళ్ల క్రిందట సీసి రోడ్డు మంజూరైంది. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా, అధికారులు పట్టించుకోకపోవడం వల్ల రోడ్డు ఏడాది క్రితం చేపట్టారు. రోడ్డు పనులను పస్ర సమీపంలోని గుండ్లవాగు నుండి ఓ కాంట్రాక్టర తన బిట్టు పనులను పూర్తి చేశారు. రెండవ వ్యక్తి ఒడ్డుగూడెం నుండి కొడిసెల ఊరి చివరి వరకు మరో బిట్టు పనులు చేశారు. అక్కడి నుండి లింగాల వరకు కంకర (చిప్స్) రాళ్లు పోసి వదిలేశారు. సంబంధితశాఖ అధికారులు కూడా రోడ్డు పనులపై దృష్టి పెట్టకోపవడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. అంతే కాకుండా కాంట్రాక్టర్ పోసిన కంకర రాళ్ల వాహనాలు అటూ ఇటూ తిరుగుతుంటే దుమ్ము లేస్తుంది. వాహనాలు ముందుగా వెళ్తుంటే వెనుక వైపు చిన్న వాహనాలు వచ్చేదుంటూ ఆ దుమ్ములో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గుండాల,లింగాల,



మామిడిగూడెం, బంధాల వైపు గిరిజనులు బైక్‌లు,కార్ల ద్వారా పస్రకు వస్తున్నారు. వాహనాలు అదుపు తప్పి వాడటంతో గాయపడుతున్నారు. గత నెలలో క్వాలిటీ కాంట్రోల్ అధికారుల బృంధం ఈ రోడ్డును సందర్శించారు. కానీ వారిని కూడా కాంట్రాక్టర్ కమ్మేసినట్లుంది. రోడ్డు పనులను పరిశీలించిన అధికారులు పనులు ఏ విధంగా ఉన్నాయో వెల్లడించకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు.తిరుగు ప్రయాణంలో అధికారుల వాహనం వేగంగా వస్తూ అదుపు తప్పి దిగబడింది. రోడ్డు వెంబడి వెళ్తున్న ప్రయాణికులు చూసి దిగబడిన అధికారుల వాహనాన్ని బయటకు తీశారు. లేదంటే వాహనం ప్రమాదానికి గురయ్యేది.

## జిల్లాలో సమగ్ర సర్వే పక్కాగా జరగాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

**జనగామ టౌన్, నవంబరు 7 ప్రభాతవార్త :** జిల్లాలో సమగ్ర సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా అన్నారు. జిల్లాలో జరుగుతున్న సమగ్ర సర్వే తీరుపైన తహసీల్దార్ ఎంపీడీవో, సూపర్‌వైజర్ ఎన్యుమరేటర్‌లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ రివ్యూ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి వరకు మొత్తం హౌస్ లిస్టింగ్ ప్రక్రియ అయిపోవాలన్నారు. 9నుంచి ప్రభుత్వం జారీ చేసిన ఫార్మాట్ ప్రకారం ప్రతీ కుటుంబం నుంచి వివరాలను సేకరించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫామ్‌లోని ప్రతీ ప్రశ్నను ఎన్యుమరేటర్‌లు జాగ్రత్తగా అవగాహన చేసుకొని వివరాలను సేకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమైనా ఎదురవుతున్నాయా అని, ఎన్యుమరేటర్‌లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టీచర్‌లు మధ్యాహ్నం కాగానే సర్వేలో పాల్గొనెలా చూడాలన్నారు. ఫారంలో అడిగిన ప్రశ్నలకు ఎన్యుమ రేటర్‌లు సరిగ్గా వివరాలు సేకరిస్తున్నా లేదా అని సూపర్‌వైజర్‌లు పరిశీలించాలన్నారు. సర్వే వివరాలు ఏ రోజుకారోజు పక్కాగా నమోదు కావాలన్నారు. డేటా ఎంట్రీలు అలర్ట్‌గా ఉండి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియచేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు సుహాసిని, సుశీల, ఆర్డీవోగోపిరామ్ పాల్గొన్నారు.

## రబీసీజన్‌లో చివరి ఆయకట్టువరకు సాగునీరు అందించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ** :వచ్చే రబీ సీజన్‌లో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఇరిగేషన్, రెవెన్యూశాఖ అధికారులు ఎగ్జిక్యూటీవ్ శాఖ అధికారులతో గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాలువలు పూర్తయినంత వరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ మెయిన్‌కెనాల్, స్టేషన్ ఘన్‌పూర్ నుంచి నవాబుపేట వెళ్లే మెయిన్ కెనాల్ వరకు డిస్ట్రిబ్యూటరీస్‌లో ఉన్న పూడికతీత పనులను, నవాబుపేట రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టు పనులు, గండి రామారం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, ప్యాకేజీ కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ రిజర్వాయర్ వద్ద జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులు, కాలువల బలోపేతం మరమ్మతు పనులను 15రోజుల్లో పూర్తి చేయాలని సంబంఇత ఏజెన్సీలకు సూచించారు. డిసెంబరు నెలలో అన్ని రిజర్వాయర్ల కింద ఉన్న చెరువులను నింపే కార్యక్రమం చేపట్టాలన్నారు. జనవరి మొదటి వారంలో అన్ని పంటలకు సాగునీరు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అంతేగాకుండా ఈనెల చివరలోపు ధర్మసాగర్, ఆర్ఎస్ ఘన్‌పూర్, అశ్వరావుపల్లి, నవాబుపేట, గండిరామారం మొదలగు రిజర్వాయర్లలో వాటి సామర్థ్యం మేరకు దేవాదుల నుంచి నీటిని ఎత్తిపోసి పూర్తిస్థాయిలో నింపాలన్నారు. ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

# ఏటూరునాగారం వార్త

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఎల్లవేళలా ఆదుకుంటా

...బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**. ఏటూరునాగారం రూరల్ నవంబర్ 07(ప్రభాత వార్త).**మండలంలోని కొండాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లెల మూర్తి అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది ఆ విషయాన్ని తెలుసుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమారి లక్ష్మణ్ బాబు వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మరియు ఇటీవల మరణించిన అట్టెం నాగరాజు కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ బాబు, తాడూరి రఘు, తాటి కృష్ణ, ఎండి ఖాజా పాషా, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, సప్పిడి రామ నరసయ్య, మాదరి రామయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, గండేపెల్లి నర్సయ్య, కాకులమర్రి భాస్కరరావు, ఖలీల్, ముస్తఫా, కొండాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాయం రాకేష్, మందపల్లి సాగర్, పడదల మహేందర్, లక్ష్మణ్, నర్సింగరావు, నాగరాజు, రాంబాబు నానాజీ, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు కుటుంబాన్ని మంత్రి పరామర్శ

**భీమదేవరపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:** గట్ల నర్సింగాపూర్ గ్రామంలోనిసీనియర్ కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. గురువారం రోజున ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ టీచర్ సామల లింగమూర్తి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యుల ను పరా మర్శించి అనంతరం వారు మాట్లాడుతూ లింగమూర్తిఅత్యంత సన్నితుడని మంచి మిత్రుడు అని కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పరామర్శించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడమ లింగమూర్తి అశోక్ ముఖర్జీ చిట్టెంపల్లి ఐలయ్య కవ్వంపల్లిస్వర్ణలత పొన్నాల మురళి శివకుమార్డాక్టర్ ఏదలాపురం తిరుపతి మండల తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాణాపురంలో పోలీసుల కార్డెన్‌సెర్చ్

*జనగామ టౌన్, నవంబరు 7 ప్రభాతవార్త :*

వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా ఆదేశాల మేరకు అలాగే జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఉత్తర్వుల మేరకు ఏసీపీ పార్థసారథి, సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐలు జిల్లాకేంద్రంలోని బాణాపురంలో గురువారం సాయంత్రం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ పార్థసారథి మాట్లాడుతూ బాణాపురం ప్రజల సహకారం తో అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నారా అనే దానిపై తనిఖీలు చేపట్టారని తెలిపారు. పోలీసులకు ప్రజల సహకారం ఉండాలని కోరారు. అనుమానా స్పద వ్యక్తులు సంచరించినా లేక ఏదైనా నేరంపట్ల సమాచారం నిమిత్తం పోలీసుల టోల్‌ఫ్రీ నంబర్ వందకు డయల్ చేసి తెలుపాలన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఫోన్‌చేస్తే మాట్లాడవద్దని, అలాగే మొబైల్‌కు ఏమైనా లింకులు వస్తే వాటిని క్లిక్ చయవద్దని, సైబర్ నేరాల బారినపడిన వారు వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఈసందర్భంగా ఏసీపీ కోరారు. అదేవిధంగా యువత మద్యానికి, గంజాయికి దూరంగా ఉండాలని, ఇలాంటి వ్యసనాలకు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అలాగే ఎవరైనా గంజాయి సేవించేవారు లేక అమ్మేవారు ఉంటే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం తనిఖీలలో సరైనపత్రాలు లేని 35వాహనాలు సీజ్ చేసి రెండు బెల్టుషాపులపై రైడ్‌చేసి మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

# పట్టణాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయం

## -టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో పుట్టిన తాను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమం కోసమే పాటుపడుతానని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ తెలిపారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో తన రాజకీయ అనుభావాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అగ్రనాయకురాలుగా పేరుపొందిన స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సమకాలికునిగా మా తాత స్వర్గీయ పెండెం కట్టయ్య తన జీవితాన్ని కాంగ్రెస్ పార్టీ కోసమే జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలు కమ్యూనిస్టు పార్టీలతో జరిగిన పోరాటాలను ఎదుర్కొని నిలిచారన్నారు. ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసమే పెండెం కట్టయ్య కాంగ్రెస్ పార్టీలో అంకితభావంగా పనిచేసి ఒక నమ్మకమైన రాష్ట్ర దేశ నాయకునిగా పేరు ప్రాఖ్యాతాలు సంపాందించారన్నారు. అదేవిధంగా తన తండ్రి స్వర్గీయ పెండెం అనంద్ సైతం రాజకీయ జీవితాన్ని అలవార్చుకొని తన తండ్రి అడుగుజాడలో నడిచారని ఆయన కూడా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని అన్నారు. వీరిద్దరి ఆశయాల సాధన కోసం తాను కూడా చిన్ననాటి నుండే రాజకీయ పార్టీలో పని చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని అన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశానుసారం ఆయన అడుగు జాడల్లో పనిచేస్తూ పార్టీ ఎదుగుదల కోసమే పని చేస్తున్నానని అన్నారు. మాధవరెడ్డి ఇచ్చిన అవకాశాన్ని అందుకోని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా సమర్థవంతంగా పనిచేసి పట్టణంలో పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశానని అన్నారు. 2019 మున్సిపల్ ఎన్నికలలో తన భార్య పెండెం లక్ష్మిని 19వ వార్డు కౌన్సిలర్గా గెలిపించుకొని వార్డు అభివృద్ధితో పాటు పట్టణంలోని 24 వార్డుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని అన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో మాధవరెడ్డి ఓడిపోయినప్పటికీ ఏ మాత్రం నిరాశ చెందకుండా పట్టణంలో యువకులను ఏకం చేసి పార్టీ ఎదుగుదలకు కృషి చేశానని అన్నారు. నా పని తీరును గుర్తించిన మాధవరెడ్డి తనకు ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో స్థానం కల్పించి తనపై మరింత బాధ్యతను పెంచారన్నారు. మాధవరెడ్డి ఆదేశాల మేరకు పార్టీలో క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తున్నానన్నారు. టిఆర్ఎస్ పాలనలో పట్టణంలో జరిగిన అవినీతి అన్యాయాలను ఎప్పటికప్పుడు అరికట్టడంలో తన వంతు కృషి చేశానని అన్నారు. 2023 మాధవరెడ్డి పిలుపుకోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు అహర్నిశలు కృషి చేశానని అన్నారు. తన వృత్తి బంగారు వ్యాపారం అయినప్పటికీ ప్రవృత్తిని రాజకీయన్నే ఎంచుకొని ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ ఎదుగుదల కోసమే పనిచేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన మాధవరెడ్డి నియోజకవర్గ అభివృద్ధితో పాటు పట్టణాబివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయి వాటి అమలు కోసం కృషి చేస్తున్నాని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ఎమ్మెల్యే మాధవరెడ్డి ఎంతో పకడ్బందీగా అమలు చేసున్న క్రమంలో పట్టణంలో తన వంతు బాధ్యతగా పథకాల అమలు పారదర్శకంగా ఉండాలని పని చేస్తున్నానని అన్నారు. పథకాల వినియోగంలో పార్టీలకతీతంగా అమలు చేస్తూ ఎలాంటి పైరవీలకు తావు లేకుండా చూస్తున్నానన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీ పదవులు ఇప్పించానే తప్ప ప్రభుత్వ పథకాలు కేటాయించలేదన్నారు. రాబోయే కాలంలో కూడా ఎమ్మెల్యే మాధవరెడ్డి సూచనలు మేరకు పార్టీ ఎదుగుదల ధ్యేయంగా ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతానని నియోజకవర్గ ప్రజలు కానీ ,పట్టణ ప్రజలు కానీ పార్టీ కార్యకర్తలకు గానీ ఎలాంటి పక్షపాతం లేకుండా నిస్వార్థంగా సేవలు అందిస్తానని చెప్పారు. డబ్బులు ఇస్తేనే పనులు అవుతాయనే ఆలోచనను ప్రజలు విడనాడాలని ఎవరికి ఎలాంటి పనులు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే సహకారంతో పని చేస్తానని అన్నారు. పార్టీలో ఉన్న అందరు నాయకుల సూచనలు తీసుకొని సమన్వయంతో ముందుకు పోతానని అన్నారు. రాబోయే నాలుగు ఏళ్లలో ఎవరికి ఎలాంటి పనులు ఉన్నప్పటికీ తన పార్టీ నాయకులుగాని నాకు గాని చెబితే సేవ చేయడానికి ముందు భాగంలో ఉన్నామన్నారు. నిస్వార్థంగా పార్టీ ఎదుగుదలకు ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేస్తూ ఎప్పటికీ ప్రజల వెన్నంటే ఉంటానని తెలిపారు. మాధవరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే ధ్యేయంగా ముందుకు సాగుతానని అన్నారు. తన రాజకీయ ప్రస్థానం మాధవరెడ్డి అశీస్సులతో కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతుందని నిర్గాటంగా చెప్పారు. ఇట్టి విషయాలు అన్ని నియోజకవర్గ ప్రజలు పట్టణ ప్రజలు గవనించి ఎల్లావేళాల తన సహాకారం తీసకుంటూ వారి సహాయ సహకారాలు తనకు అందిస్తారని ఆశీస్తున్నాని చెప్పారు.



## సైన్స్‌తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### -మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి

**మరిపెడ, నవంబర్ 7, ప్రభాతవార్త:**

విద్యార్థిని విద్యార్థులకు సైన్స్‌తోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జనవిజ్ఞానవేధిక ప్రతియెటా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా పాఠశాలస్థాయిలో నిర్వహించి చెకుముకి పరీక్షల ప్రశ్నపత్రాలను మండల తహాశీల్దారు డి. సైదులు, పాఠశాల ప్రధానోపాద్యాయులు అనంతరావు, జెవివి మండల అధ్యక్షుడు బయగాని రామ్మోహన్‌లు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్‌తోనే సమగ్ర అభివృద్ధి కలుగుతుందని, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలు అలవర్చుకోవాలని, మూఢనమ్మకాలు, అందవిశ్వాసాల నిర్మూలనకు ప్రజలందరు కృషిచేయాలన్నారు. చెకుముకి పరీక్ష ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని, అంతర్గత శక్తులు వెలికితీయబడుతాయని అన్నారు. ప్రజల కోసం, ప్రగతికోసం, శాంతి కోసం, సైన్స్ కోసం, స్వాలంబన కోసం సైన్స్ అనే నినాదనాలతో జన విజ్ఞాన వేధిక పనిచేస్తుందని శాస్త్ర ప్రచారం చేస్తూ ప్రజలలో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో 8వ తరగతి నుండి సాయిచరణ్, 9వ తరగతి నుండి స్వాతి, 10వ తరగతి నుండి స్వప్నలు మండలస్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషకరం అన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 21న జరిగే మండస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి ఉపాధ్యక్షులు జనార్ధనాచారి, కన్వీనర్లు శ్రీశైలం, స్వప్న, రాజకుమారి, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

## శివాలయంలో కొనసాగుతున్న కార్తీకమాసోత్సవం

**గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త**



గూడూరులోని సనాతన శివాలయంలో పవిత్ర కార్తీక మాసోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి. ఈనెల 2 నుండి కార్తీక మాసం ప్రారంభం కాగా ఆరోజు నుండి శివాలయంలో ప్రతినిత్యం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. విగ్రహాల రూపంలో ఏకశిలపై కొలువుదీరి ఉన్న శివపార్వతులను ప్రత్యేక అలంకరణలో భక్తులు ప్రతిరోజు దర్శించుకుంటూ నీరాజనాలు పడుతున్నారు. అదేవిధంగా ఆలయంలోని మరో గర్భగుడిలో ఉన్న శివలింగానికి ఉదయం, సాయంత్రం అభిషేకాలు నిర్వహిస్తూ పంచనాద హారతులు సమర్పిస్తున్నారు. రోజుకో రకంగా ఫల, పత్ర, పుష్పాలతో పాటు ప్రత్యేక పదార్థాలతో శివలింగాన్ని అభిషేకిస్తున్న భక్తులు గురువారం రాత్రి అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభంపై తొలిరోజు నుండి ఆకాశదీపావిష్కరణ చేస్తున్న క్రమంలో గురువారం రాత్రి కూడా భక్తుల శివనామస్మరణ మధ్య ఆకాశదీపారాధన చేసి దానిని ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు.

## కొనుగోలు కేంద్రాలను అప్రమత్తంగా నిర్వహించాలి

**గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను అప్రమత్తంగా, అన్ని జాగ్రత్తలతో నిర్వహించాలని మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు సూచించారు. గూడూరులోని రైతు వేదిక భవనంలో గురువారం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేసారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తెచ్చే రైతులకు అవసరమైన అని సదుపాయాలు సమకూర్చాలన్నారు. ధాన్యం కేంద్రాల వద్ద విధిగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, కనీస వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే రైతులు 17 శాతం తేమ మించకుండా తీసుకొచ్చే విధంగా వారికి అవగాహన కలిగించాలన్నారు. కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్, డిటి కోమల, ఎపిఎం రవీందర్, ఎఇఓలు, కోనుగోలు కేంద్రాలు నిర్వహించే పిఎసిఎస్, జిసిసి, ఐకెపిల నుండి పలువురు పిపిసి సెంటర్ల ఇంచార్జీలు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## గెలుపోటములను స్పూర్తిగా తీసుకోవాలి

**గార్ల, నవంబర్7 ప్రభాతవార్త:**

గెలుపు ఓటమీలు క్రీఢాకారులకు సహజమే రెండింటిని సరిసమానంగా స్వీకరించి గెలుపు ఓటమీలను స్పూర్తిగా తీసుకోవాలని విశ్రాంత క్రీఢా ఉపాద్యాయులు వంగా రామన్న, జాతీయస్థాయి సెటిల్ క్రీఢాకారుడు సాంబమూర్తి, గార్లఎస్సై ఎన్. జీనత్ కుమార్, అన్నారు. గార్ల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో గత రెండు రోజులుగా మండల కేంద్రంలోని బాస్కెట్‌బాల్ మైదానంలో మూడు జిల్లాలు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల స్థాయిలో బాస్కెట్‌బాల్ ఇన్విటేషన్ టోర్నమెంటు నిర్వహించారు. చివరి రోజు బుధవారం నిర్వహించిన బాస్కెట్‌బాల్ ఫైనల్ టోర్నమెంటులో మహబూబాబాద్ బాస్కెట్‌బాల్ జట్టు ప్రధమస్థానంలో, ద్వితీయ స్థానంలో గార్ల బాస్కెట్‌బాల్ జట్టు, తృతీయ స్థానంలో ఖమ్మం బాస్కెట్‌బాల్ జట్టు నిలిచాయి. ఈసందర్భంగా వారు ముఖ్య అతిధులుగా పాల్గొని గెలుపొందిన క్రీఢాకారులకు బహుమతులు, షీల్డ్‌లు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు క్రీఢానైపుణ్యాలను ఎప్పటిక



ప్పుడు పెంపొందించుకుంటు కృషి, పట్టుదలతో విజయబాటలో పయనించాలని సూచించారు. అనంతరం క్రీఢామైదానం ఏర్పాటుకు సహకరించిన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించిన గార్ల బాస్కెట్‌బాల్ క్రీఢాకారులు తోడేటిరాము, కత్తులప్రశాంత్, రెడ్డిమల్ల ఉమేష్, బూర్లచంద్రశేఖర్, నాగరాజు, నరసింహరావు, ఉప్పరిశ్రీనివాస్, వివేక్‌సిద్దార్థ, ధనుష్‌సిద్దార్థ, ఎజస్, గొర్రె, రిజ్వాన్, పవన్‌కుమార్, చరణ్, సృజన్, నవనీత్, నిఖిల్, వెంకటసాయి, లకు ముఖ్యఅతిధులకు, బహుమతుల దాతలు సపావట్ బాలాజీ, సహకరించిన ప్రతి ఒక్కరికి బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి సూత్రపు జయశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ నాయక్, సిపిఎం జిల్లాకార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, ప్రముఖులు, యువత, విద్యార్థులు, బాస్కెట్‌బాల్ క్రీఢాకారులు, తదితరులున్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శం

**స్థానిక ఎన్నికల్లో అన్ని కులాలకు సమన్యాయం**

**సర్వే వలన బిజెపి పీఠం కదులుతుందని భయం**

**బిజెపికి రిజర్వేషన్లపై అభిప్రాయం తెలపాలి: మంత్రి పొన్నం ప్రభాకర్**



**భీమదేవరపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరిగే సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం రోజున భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే నిర్వహిస్తున్న కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నిర్వహిస్తున్న అధికారులకు పూర్తి సమాచారం అందించాలని ప్రభుత్వం నుండి పొందే పథకాలకు ఉపయోగపడుతుందని స్థానికులకు సూచించారు. అన్ని కులాల వారికి అన్ని రంగాలలో ఈ సర్వే ద్వారా మంచి జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం దేశంలోఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. దేశంలోని అసమానతలను గుర్తించకుండా చికిత్స చేయడం అసాధ్యమని రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సందర్భంగా కుల సర్వే చేస్తామని హామీ ఇవ్వడంతో ఎక్స్రే మాదిరిగా ఈ కార్యక్రమం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న కోటి 15 లక్షల నివాసాలకు 87 వేల ఎనిమినేటర్స్ ను నియమించి ఒక్కొక్కరికి 150 ఇండ్ల వివరాలు సేకరించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సమగ్ర సర్వేకు బిజెపి వ్యతిరేకమని అందుకే ఆలస్యం అవుతుందని దేశవ్యాప్తంగాసర్వే జరిగితే బిజెపి పీఠం కదులుతుందని భయం ఉంది అని అన్నారు. దేశవ్యాప్తంగా రిజర్వేషన్ల పైన బిజెపి అభిప్రాయం తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ఎమ్మార్వో ప్రవీణ్ గ్రామపంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు మండల అధికారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ ముఖర్జీ చిట్టెంపల్లి ఐలయ్య కవ్వంపల్లి స్వర్ణలత డాక్టర్ యదుల్లాపురం తిరుపతి చిదుర శివకుమార్ పొన్నాల మురళి తదితర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో మేడపైన గంజాయి మొక్కల పెంపకం

**వ్యక్తి అరెస్ట్ కటకటాల పాలు**

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** సులభంగా డబ్బు సంపాదించడం అలవాటు పడి తన వ్యక్తిగత అవసరాల కోసం ఒక అడుగు ముందుకేసి సినిమాకు మించి వినూత్న రీతిలో తన ఇంటి మేడపైనే గంజాయి మొక్కల పెంపకాన్ని చేపట్టి గృహ పరిశ్రమగా ప్రారంభించి చివరకు పోలీసులకు చిక్కి కటకటాల పాలైయ్యాడు..వివరాల్లోకి వెళితే..వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన పల్లెబోయిన కుమార్ (60), సులభం డబ్బు సంపాదనతో పాటు తన అవసరాలకోసం ఏకంగా ఒక గృహపరిశ్రమ తరహాలో నిందితుడు తన ఇంటి మేడపైనే పూల కుండీల్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టాడు. గురువారం రైల్వే స్టేషన్లో తనిఖీ లు యాంటీ డ్రగ్స్ టీం పోలీసులకు పక్క సమాచారం రావడంతో పోలీసులు మత్తు పదార్థాలను పసిగట్టే పోలీస్ జాగిలంతో మేడ పైన గంజాయి మొక్కలను గుర్తించి వాటి స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇంటి యాజమాన్ని డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు గంజాయి మొక్కలు పెంపకం చేపట్టిన నిందితుడి మీల్స్ కాలనీ పోలీస్ కు అప్పగించారు. ఈ తనిఖీల్లో యాంటీ డ్రగ్స్ టీమ్ ఇన్స్పెక్టర్స్ జె సురేష్, ఆర్ఐ శివ కేశవులు, ఆర్ ఎస్ఐ పూర్ణ చంద్రా రెడ్డి , ఎస్ఐ చాంద్ పాషా, ఏఎస్ఐ సాంబయ్య, సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# త్వరలో అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్‌గా మామునూరు ఎయిర్ పోర్టు రూపకల్పన





**వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తాం ఎయిర్ పోర్ట్ భూ సేకరణకు రైతులు, స్థానికులతో చర్చించిన మంత్రి కొండా సురే ఖ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి భూములు అప్పగింత కు రైతులు సుముఖంస్థానికులు రైతులకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి**

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయవ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలిసి గురువారం మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావలసిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో మాట్లాడారు. ఎయిర్ పోర్ట్ వస్తే స్థానిక ప్రజల జీవితాలు ఎలా మెరుగుపడతాయో కూలంకుషంగా వివరించి, వారిని ఒప్పించారు. ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు తమ అమూల్యమైన భూములు అప్పగిస్తున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. భూమి కోల్పోతున్న 233 మంది రైతులు, ప్లాట్ ల యజమానులతో చర్చించి వారి అభిప్రాయాల మేరకు ఇతర భూమి కేటాయించి, వారు కోరిన విధంగా మౌలిక సదుపాయలైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, ఇతర సదుపాయాలను కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ ఉందని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. వరంగల్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వరంగల్ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తామని మంత్రి స్పష్టం చేశారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప తోపాటు, భద్రకాళి 1000 స్తంభాల ఆలయం, వరంగల్ కోట కాకతీయ కట్టడాలు, మెగా టెక్స్టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రయాణికుల సర్వీసులతోపాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్టు అభివృద్ధి చేస్తామన్నారు.హైదరాబాద్ విమానాశ్రయానికి 150 కి.మీల దూరంలో మరో వాణిజ్య విమానాశ్రయం ఏర్పాటు నిబంధనల మేరకు కుదరదని చెప్పినా, సీఎం రేవంత్ రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వాన్ని, జిఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సురేఖ కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సురేఎయిర్ పోర్టు ఏర్పాటుకు భూములు అప్పగించేందుకు ఒప్పుకున్న రైతులు, స్థానిక ప్రజలకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించేందుకు కావలసిన నిధులు, రైతులకు కేటాయించే స్థలాలను పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేసి మౌలిక సదుపాయాల కల్పనకు, పరిహారం చెల్లింపుకు సమగ్ర నివేదికను రూపొందించి మంజూరి నిమిత్తం ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి సురేఖ ఆదేశించారు.అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య.. ఎమ్మెల్యేలు కె.ఆర్ నాగరాజు.. రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..చారితాత్మక వరంగల్ నగరాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేయుటకు ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారని ముఖ్యంగా విమానాశ్రయం ఏర్పాటు కు ప్రత్యేక చొరవ తీసుకొంటున్నారని అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా సరైన రవాణా వ్యవస్థ ఉండాలని, విమానాశ్రయం ఏర్పాటుతో వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దీనితోపాటు నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్ల ఏర్పాటు జరుగుతున్నదని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి ద్వారా కావలసిన నిధులు మంత్రి కొండా సురేఖ తో కలసి మంజూరు చేయిస్తామని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూభూములు క్షేత్రస్థాయిలో సర్వే చేసి పూర్తిగా మ్యాపింగ్ చేస్తామని ప్రస్తుతమున్న ధరలు, కోరుతున్న ధరలు, కావాల్సిన నిధులతో కూడి నసమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు.. ఆర్ అండ్ బి, ఎస్ సి, నాగేందర్ రావు, ఈ.ఈ జితేందర్ రెడ్డి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# వరంగల్ రైల్వే స్టేషన్‌లో యాంటీ డ్రగ్స్ టీం విస్తృత తనిఖీలు

**ఇంచార్జి ఇన్స్పెక్టర్ సురేష్**



**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ టీం, ఇంతేజార్ గంజ్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ లో పోలీస్ జాగిలం తో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు అనుమానస్పదంగా ప్రయాణికుల సామానుతో పాటు, వారి లగేజీ బ్యాగ్ లను పోలీసులు పోలీస్ జాగిలం తో తనిఖీ చేయించారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ టీం ఇంచార్జి ఇన్స్పెక్టర్ సురేష్ ప్రయాణికులతో మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా గంజాయి తో పాటు ఎలాంటి మత్తు పదార్థాలను అక్రమ రవాణా చేస్తున్న, విక్రయిస్తున్న, వినియోగిస్తున్న తక్షణమే 8712584473 సెల్ నంబర్ కు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో యాంటీ డ్రగ్స్ టీమ్ ఇన్స్పెక్టర్స్ జె సురేష్, ఆర్ఐ శివ కేశవులు, ఆర్ ఎస్ఐ పూర్ణ చంద్రా రెడ్డి , ఎస్ఐ చాంద్ పాషా, ఏఎస్ఐ సాంబయ్య మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన



**భీమదేవరపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:** గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన పోలీసులు కల్పించారు. గురువారం రోజున ముల్కనూర్ ఎస్సై సాయి బాబు ఆధ్వర్యంలో గట్ల నర్సింగాపూర్ జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్కాతుర్తి సీఐ పులి రమేష్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల చేసే మోసాలపై అవగాహన కల్పిస్తూ అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని విద్యపై ఆసక్తి పెంచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాఠశాలసిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎల్లమ్మదేవి ఆలయ పనుల పరిశీలన

**ఐనవోలు,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున దేవస్థానం ఆవరణంలో శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయ పనులను దేవాలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నా గేశ్వరరావు గురువారం పరిశీలిం చారు. హైదరాబాద్ వాస్తవ్యులు దాత హర్ష సర్వేశ్వరరావు యాదవ్ సుమారు 30 లక్షల వ్యయంతో ఆ లయాన్ని నిర్మాణం చేస్తున్నట్లు ఈ వో తెలిపారు. దేవాదాయ ధర్మా దా య శాఖ ఇంజనీరింగ్ విభాగం వారి ప్లాన్స్ అండ్ ఎస్టి మేట్స్ ప్రకారంగా దేవా దాయశాఖ స్థపతి సూచనలు ప్రకారం ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈవోతో పాటు జూని యర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్ ఉన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సమగ్ర కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కోరారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను చేపట్టిందన్నారు. ఈ సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఈనెల 6నుంచి 8వ తేదీ వరకు ఇంటింటి జాబితా రూపొందిస్తున్నామన్నారు. ఈనెల 9నుంచి సమగ్ర ఇంటింటి సర్వే నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, 18వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. జిల్లాలో ఈ సర్వేకు నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పర్యవేక్షణ అధికారిగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ లు వ్యవహరిస్తారన్నారు.



ఈ సర్వేపట్ల జిల్లా యంత్రాంగం పారదర్శకంగా చేపట్టాలని, అందుకోసం మూడంచెల పర్యవేక్షణ టీమ్‌లను నియమించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీ 150కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్, పది మంది ఎన్యుమరేటర్‌లకు ఒక సూపర్‌వైజర్, అలాగే మండల ప్రత్యేక అధికారులను జిల్లాస్థాయి నోడల్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో పదిశాతం రిజర్వుతో 1156ఎన్యుమరేటర్లు, 116సూపర్‌వైజర్లు, 12మంది మండల ప్రత్యేక అధికారులు, మున్సిపాలిటీలో మొత్తం 30వార్డులకు ఐదుగురు ప్రత్యేక అధికారులను కేటాయించామని వివరించారు. ప్రతీ ఇంటికి స్టిక్కర్లు తప్పనిసరిగా అతికిస్తామన్నారు. ఎన్యుమరేటర్‌లకు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చామని, బుధవారం 65,064కుటుంబాలను సర్వే చేసి సమాచారం సేకరించామన్నారు. ఇందులో భాగంగా పార్ట్-1లో కుటుంబ యజమానికి సంబంధించిన కులం, మొబైల్‌నంబర్, విద్య, ఉపాధి, కులవృత్తులు, ఆదాయం, పన్ను, భూములు, బ్యాంకు ఖాతాలు, విద్య, ఉపాధిలో పొందిన రిజర్వేషన్ పొందిన పథకాలు, రాజకీయ నేపథ్యం, వలసలు ఇలా వివరాలు సేకరిస్తామని అన్నారు. పార్ట్-2లో కుటుంబ వివరాలకు సంబంధించిన పొందిన రుణాలు, వ్యాపారాలు, నివాసం, స్థిర చరాస్థి తదితర వివరాలను సేకరిస్తామని, జిల్లా ప్రజలందరూ రేషన్, ఆధార్, ధరణి, పొలిటికల్‌కు సంబంధించిన పత్రాలను మాత్రమే చూస్తామని, ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని, ప్రజల వివరాలన్నీ గోప్యంగా ఉంచుతామని, స్వేచ్ఛగా తమ వివరాలను తెలుపాలని కోరారు. అదేవిధంగా ప్రజల్లో అపోహలను తొలగించి చైతన్యపరచాలని, తమకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి వెంటనే తీసుకరావాలని తెలిపారు.



జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## చైన్‌స్నాచింగ్‌ల బారినపడకుండా అప్రమత్తంగా ఉండాలి

*రఘునాథపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త :*



మహిళలు చైన్‌స్నాచింగ్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ మహిళలు బంగారు ఆభరణాలు ధరించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పబ్లిక్ ప్లేస్‌లలో ఉన్నప్పుడు మీ చుట్టూ ఉన్నవారిపై పూర్తిశ్రద్ధ వహించాలని, ఒంటరిగా నడుస్తున్నప్పుడు ఫోన్‌లో మాట్లాడటం చేయరాదన్నారు. పెద్దమొత్తంలో డబ్బు లేదా విలువైన ఆభరణాలను బహిరంగంగా ప్రదర్శించడం చేయకూడదన్నారు. రాత్రిసమయాల్లో పార్కులు, ప్లేగ్రౌండ్‌లు, ఖాళీ స్థలాలు వంటి నిర్జన ప్రదేశాల గుండా వెళ్లకుండా ఉండాలని, ఇంటి గుమ్మం వరకు మిమ్ములను అనుసరించినట్లు అనిపిస్తే జాగ్రత్తగా ఉండాలన్నారు. మీకు బెదిరింపు కాల్స్ వచ్చినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మిమ్ములను ఎవరైనా వెంబడిస్తే డైరెక్షన్‌ను మార్చి వేరే వీధిని దాటాలని ఆ వ్యక్తి పట్టుదలగా అలాగే వెంబడిస్తూ ఉంటే మీరు ఎక్కువ మంది వ్యక్తులు ఉన్న సమీప ప్రదేశానికి పరుగెత్తి వెంటనే మీ చుట్టుపక్కల ప్రజల సహాయాన్ని కోరాలని తెలిపారు. ఏదైనా దాడి జరిగితే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు.

## సురా పానకంకు ఖుషీ అయిన విదేశీయులు

**- వెల్ది గ్రామంలో తాటికల్లు తాగిన అమెరికన్‌లు**

*రఘునాథపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త :*



తెలంగాణ సురాపానకం... ఆరోగ్యానికి ఔషధ నిధి అయిన తాటికల్లును అమెరికన్ విదేశీయులు ఒక్క దమ్ము పట్టి ఖుషీ అయ్యారు.... తాగితే తాటికల్లు తాగాలి.. తింటే గ్యారలే తినాలి అనే సామెత గుర్తుకొస్తుంది... విదేశీయుల సురాపానకం సేవన వివరాలు ఇలా ఉన్నాయి... రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామం తాటికల్లుకు పెట్టింది పేరు. ఈగ్రామంలోసుమారు 50మంది తాటికల్లు అమ్మి జీవనాధారం పొందుతున్నారు. హైదరాబాద్ కేంద్రంగా చీర్స్ స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లాలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనేందుకు అమెరికా దేశస్తులతో కలిసి సంస్థ నిర్వాహకుడు బత్తిని అశోక్‌గౌడ్ హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వెళ్తే గ్రామంలో విదేశీయులకు తాటికల్లు రుచిని చూపించారు. దీంతో ఉత్సాహంగా వారు ఒక్క దమ్ము పట్టారు. దీంతో బత్తిని మల్లేశ్‌గౌడ్ కల్లు విశిష్టతను విదేశీయులకు వివరించారు.

## అఖండ జ్యోతి వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

*పాలకుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం శ్రీ సోమేశ్వరాలయం గుట్టపై ఈనెల 15న నిర్వహించనున్న అఖండ జ్యోతిదర్శనం వాల్‌పోస్టర్‌ను రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో కలిసి తొర్రూరులో గురువారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, ఆలయ ఈవో మోహన్‌బాబు, అర్చకులు డీవీఆర్ శర్మ, మత్తగజం నాగరాజు, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

## గిరిజన బాలుర ఆశ్రమపాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్

*జనగామ టౌన్, నవంబరు 7 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు-2024 లో భాగంగా గురువారం ఆశ్రమ పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.లచ్చీరాం తెలిపారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో 8,9,10 తరగతుల నుంచి 50మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. ఇందులో అత్యున్నత ప్రతిభ కనబరిచిన 8వ తరగతి విద్యార్థి బి.మోతిలాల్, 9వ తరగతి విద్యార్థి డి.బాబ్జి, పదవ తరగతి విద్యార్థి జి.వినోద్ ప్రథమ స్థానంలో నిలిచి మండలానికి ఎంపికయ్యారన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.వాసు, రతన్‌సింగ్, జి.సారయ్య, ఎల్.పరమేశ్వర్, ఎల్.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో ట్రంప్ గెలుపుపట్ల కొన్నె గ్రామంలో సంబరాలు

**- పూలదండలు, పాలాభిషేకాలతో పూజలు**

*జనగామ, నవంబరు 7 ప్రభాతవార్త :*



అమెరికా అధ్యక్షుడుగా బరిలో ఉన్న ట్రంప్ గెలుపుపట్ల జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో ఘనంగా సంబరాలను నిర్వహించారు. గతంలో బున కృష్ణ ఏర్పాటు చేసిన ట్రంప్ విగ్రహానికి పూలదండలు వేసి పాలాభిషేకంతో పూజలు చేశారు. ఈసందర్భంగా ట్రంప్ అభిమానులు మాట్లాడుతూ ట్రంప్ వీరాభిమాని కృష్ణ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విగ్రహాన్ని 2019లో ఏర్పాటు చేయడం జరిగిందని, అతడు ఇప్పుడు మన మధ్యలో లేకపోవడం బాధాకరమైన విషయమని, అతను ఇప్పుడు ఉంటే అమెరికా అధ్యక్షుడుగా మరోసారి ట్రంప్ విజయం సాధించడంపట్ల ఎంతగానో సంతోషం వ్యక్తంచేసేవాడని తెలిపారు. ఈసందర్భంగా ట్రాంప్‌కు తెలంగాణ రాష్ట్రంలోని కొన్నె గ్రామం నుంచి శుభాకాంక్షలను అభిమానులు తెలియచేశారు. కార్యక్రమంలో ట్రంప్ అభిమానులు శ్రీకాంత్, తాటికొండ నరసింహాచారి, బొడ్డుప్రవీణ్, అంబాల ఆగయ్య, యాట రమేష్, మాదయ్య ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాపర్స్ ఏర్పాటు

*పాలకుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదాల నివారణకుగాను నిత్యం ప్రమాదాలు జరిగే స్థలాల వద్ద ప్రమాదసూచిక ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నుంచి తొర్రూరుకు వెళ్లే దారిలో వావిలాల మూలమలుపు వద్ద ప్రమాదాలు జరిగే ప్రదేశంలో వాహనాలు నెమ్మదిగా వెళ్లే విధంగా స్టాపర్స్‌లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగు స్థలం నెమ్మదిగా వెళ్లుమూ, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా అని ఫ్లెక్సీని కట్టించడం జరిగిందని ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దంతవైద్య పరీక్షలు

*రఘునాథపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త :*



మండలంలోని కోమల్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జీఎల్ఎస్ డెంటల్ క్లినిక్ హన్మకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ శేష్‌కుమార్, నిఖిత విద్యార్థులకు దంతపరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం సాయంత్రం దంతాలు శుభ్రం చేసుకోవడం వల్లదంతాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్‌సుందర్‌రావు, ఉపాధ్యాయులు సంతోష్‌రెడ్డి, పుష్ప, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

*పాలకుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కులగణన ద్వారా చేపడుతున్న గృహాల గుర్తింపు, గృహాలకు ఇంటికి స్టిక్కర్ వేసే ప్రక్రియను మండల ప్రత్యేక అధికారిణి వసంత పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంఈవో నర్సయ్య, కార్యదర్శి వెంకటేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

నర్సంపేట,నవంబర్ 7, ప్రభాతవార్త



కార్తీక మాసంను పురష్కరించుకొని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట పట్టణంలోని అంగడిరోడ్, వాసవి ఫంక్షన్ హాల్ ఏరియాలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలు వెలిగించడం-అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు.దీపం వివరణ ప్రమిద మనిషి శరీరం మట్టితో సమానం అట్టి ప్రమిదలనే వాడే వారు.రెండు వత్తులు జీవాత్మ ఆత్మల కలయికకు గుర్తు అన్నారు.వత్తులు వెలిగించే నిప్పు గురువు ఇచ్చే జ్ఞానాన్నికి గుర్తులని,నూనె మనిషి జీవితంకు జన్మకు కారణమైన కర్మను ఇక్కడ నూనెగా భావించాలని అన్నారు.దీపం వెలుగుట గురువు ఇచ్చిన జ్ఞానాన్ని ఆరిపోకుండా వెలిగేలా ఉండాలి అంటే జీవులు ఆత్మతో యోగం అవ్వాలి అందుకే రెండు వత్తులు పెన వేసి ఉంచుతారన్నారు.రెండు వత్తులు కాలిపోవుట ప్రమిదలో నూనె అయిపోయి రెండు వత్తులు కాలి పోయినప్పుడు మట్టి ప్రమిదలను పారవేయాలి,అంటే మనిషికి కర్మ అయిపోతే చనిపోతాడు అలాగే యోగ వలన యోగాగ్నిలో కర్మ కాలిపోతే జీవాత్మ మోక్షం పొందును.మనిషి తలలో కర్మ అనే నూనె అయిపోతే ఇక జీవుడు ఆ శరీరం విడిచి పెట్టవలసిందే విడిచి పెట్టాలి.అపుడు ఆ దేహంలో ఇక జీవం లేదు అని మట్టి ప్రమీదలను మట్టిలో కలిపివేసేవారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఓంప్రకాష్ ఆచారి, కిరణ్ చారి, శంకర్, రావణ్ చారి, విక్రమ్, నిర్మల, త్రైతశ్రీ, అక్షయ, శశిరేఖ, రోహిణి, నిర్మల పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అయిన మినీ స్టేడియం కబడ్డీ క్రీడాకారుడు

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టివిఎల్ సత్యవాణి ఆధ్వర్యంలో స్టేడియం కబడ్డీ ఇంచార్జ్ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ శిక్షణలో మిని స్టేడియం నర్సంపేటలో ప్రతిరోజు కబడ్డీ శిక్షణ తీసుకుంటున్న కబడ్డీ క్రీడాకారుడు ఎట్టి వరుణ్ సందేశ్ ఈనెల 5వ తేదీన జెఎన్ఎస్ హనుమకొండ స్టేడియంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14 సంవత్సరాల కబడ్డీ పోటీల్లో వరంగల్ జిల్లా బాలుర కబడ్డీ టీంకు కెప్టెన్‌గా వ్యవహరించి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అయ్యాడు.గురువారం నుండా యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనబోతున్న మినీ స్టేడియం నర్సంపేట క్రీడాకారుడు మరియు కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని సత్యవాణి, వరంగల్ జల్లి అసోసియేషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్శిటి వరంగల్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, వరంగల్ జిల్లా ఎస్జిఎఫ్ సెక్రెటరీ సోనబోయిన సారంగపాణి, నర్సంపేట డివిజన్ వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు గూడెపు భిక్షపతి, ఎస్జిఎఫ్ నల్లబెల్లి దుగ్గొండి జోన్ సెక్రెటరీ చెన్నబోయిన రామదాసు, గుండేటా రవీందర్ గౌడ్, కందుల స్వామి గౌడ్, నాగరాజు గౌడ్, గొర్రె సుభద్ర తదితరులు క్రీడాకారులను అభినందనలు తెలియజేశారు.

## జెడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



జనజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర శిక్ష సౌజన్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పాఠశాల స్థాయి టాలెంట్ టెస్ట్ గురువారం జెడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో నిర్వహించారు.ఇట్టి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పెద్దిరెడ్డి అర్పిత ఆవిష్కరించారు.విద్యార్థిని విద్యార్థులు ప్రశ్న పత్రాన్ని ఏకాగ్రతతో చదువుకొని సరియైన సమాధానాలను రాయాలని ప్రతి ప్రశ్న ఆలోచింపజేసే విధంగా ఉంటుందని ఇవి నిజజీవితానికి అనువహించుకునేటువంటి ప్రశ్నలని కాంపిటేషన్ స్పిరిట్ ఈ ప్రశ్న పత్రం మీకు అందిస్తుందని తెలియజేశారు.పాఠశాల స్థాయిలో ఎంపికైన ఎనిమిది తొమ్మిది పది తరగతుల నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేసి తేదీ 21.11.2024రోజున జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ నర్సంపేటలో జరిగే మండల స్థాయి పోటీలకు పంపిస్తామని అన్నారు.మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందని జడ్పీహెచ్ఎస్ గురిజాల విద్యార్థులు మండల జిల్లా స్థాయిలలో ప్రథములుగా నిలిచి రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు వెళ్లే అవకాశాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఏమి సాదత్, ఏ చంద్రకళ, ఎం నాగరాణి, ఎండి రాయబోస్, బి రవీందర్, బి రమేష్, ఎం రాజేష్, సిహెచ్ సంతోష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో గురువారం నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లి గ్రామానికి సంబంధించిన బిజెపి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీని నిలదీసి హామీలను నెరవేర్చుటకు కీలకపాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణ ప్రజల తరపున పోరాటానికి సరియైన పార్టీగా భావించి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పని చేయుటకు నిర్ణయించుకొని గురువారం బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.మండల పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు బిజెపి గ్రామ పార్టీ నాయకులు గూగులోతు యాకూబ్ నాయక్, భూక్యా రమేష్ నాయక్‌లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణితో పాటుగా గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా సంగూలాల్, మాజీ సర్పంచ్ లూనవత్ వెంకన్న, ఊరటి అమరేందర్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, లూనవత్ దేవ్‌సింగ్, బానోతు రమేష్, బాదవత్ రమేష్, ముత్నేని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## డాక్టర్ విశారదన్ మహరాజ్ మాభూమి మహాపాదయాత్రను విజయవంతం చేయండి

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



తెలంగాణలో బిసి,ఎస్సి,ఎస్టీల రాజ్య స్థాపనకై ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ 15000 కిలోమీటర్ల మాభూమి పాదయాత్ర చేయబోతున్నట్లు ప్రకటించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని నర్సంపేట మండల కన్వీనర్ సంగాల శివకృష్ణ అన్నారు.తెలంగాణ ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే ఐదు గ్యారంటీలు సాధించడానికి అనగారిన ప్రజల్ని నిత్యం చైతన్యంతో ఉంచడానికి పీడిత వర్గాలకు రాజ్యాధికార రహదారి వేయడానికి మళ్లీ మరో పాదయాత్ర మార్గాన్ని ఎంచుకున్న డాక్టర్ విశారదన్ మహరాజ్‌కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ భూమిపై గ్రామ గ్రామాన ప్రజల్ని నిత్యం చైతన్యం కల్పిస్తూ ప్రభుత్వంపై ప్రజాస్వామ్య యుద్ధం చేస్తూ అణగారిని ప్రజల ఆత్మ గౌరవం కోసం అధికారం కోసం బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజల కన్నీటిని తుడవడానికి చేస్తున్న ఈ మహా కాలినడకను తెలంగాణ ప్రజలందరూ ఈ మహా కాలినడకలో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్న 15వేల కిటోమీటర్ల మాభూమి పాదయాత్ర ద్వారా బిసి,ఎస్టీ,ఎస్సీ అణగారిన వర్గాల ప్రజల దు:ఖ విముక్తి పరిష్కారం మార్గం ఏర్పడుతుందని అన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థిని

చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు హెచ్ఎం జయ తెలిపారు.వరంగల్ ఓ సిటీలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జిఎఫ్ఐ) అండర్ 17 ఖోఖో బాల బాలికల పోటీలలో పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి రెడ్డబోయిన కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.వ్యాయామ ఉపాధ్యాయురాలు రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 8,9, 10 తేదీలలో ఖమ్మం జిల్లాలో జరుగుతున్నాయన్నారు.రాష్ట్రస్థాయిలో కూడా కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని కోరారు.ఈ మేరకు విద్యార్థి కీర్తనను ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని ఉపాధ్యాయులు హెచ్ సునీత, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, కె మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

## సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

### -సమగ్ర సర్వే పూర్తి స్థాయిలో చేయాలి

దుగ్గొండి, నవంబర్ 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని జెడ్పీసీఓ రాంరెడ్డి అన్నారు.మండలంలోని శివాజీనగర్, వెంకటపురం, దుగ్గొండి, లక్ష్మీపురం గ్రామాలలో గురువారం కుటుంబ సమగ్ర సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో వివరాలను సేకరించాలన్నారు.రేషన్‌కార్డు ఉన్న ప్రతి లబ్దిదారుని ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ అధికారి గోవిందరాజన్, ఎంపీడీఓ డాక్టర్ అరుంధతి, ఎంపీఓ శ్రీధర్ గౌడ్, ఎఎస్ఓ పవన్‌కుమార్, ఉపాధ్యాయులు సతీష్ కుమార్, శ్రీనివాస్, సూపరిడెంట్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు వైనాల యాదగిరి, కొండల్‌రెడ్డి, రజినీ, మురళీ, రాజ్‌కుమార్, దేవేందర్, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, కారోబార్ పోలోజు రాంబాబు, సీఏ శోభ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

దుగ్గొండి, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన తడుక రజిత శ్రీనివాస్ దంపతుల కుమార్తె ప్రవళిక-అవినాష్‌ల వివాహానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ పెంచాల సతీష్, సంతోష్, రడం రాజేందర్, కొలిపాక భాస్కర, నల్ల రవి, కొత్తపెల్లి రాజమౌళి, కోండ్రా సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

**రూ.278 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే జీఎస్సార్**



*భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పాలిటీ పరిధిలోని పలు వార్డులల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఫేజ్ 5 కింద సుమారు రూ.278 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ముందుగా, 22వ వార్డులో రూ.25 లక్షలతో పాత గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 1వ వార్డులో రూ.30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, రూ.80 లక్షలతో కాశింపల్లి బ్రిడ్జి వద్ద రిటర్నింగ్ వాల్ మరియు కల్వర్టు పనులకు, రూ.143 లక్షలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. శంకుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు అనునిత్యం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ తో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి,భూపాలపల్లి రూరల్,మల్హర్‌రావు,రేగొండ

# గైర్హాజరైన కార్మిక కుటుంబాలకు కౌన్సిలింగ్

*భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*



కేటికే 5 ఇంక్లీన్ లో పనిచేస్తున్న విధులకు గైర్ హాజరు అవుతున్న కార్మికుల కు సి ఎండి శ్రీ బలరామ్ గారి ఆదేశాల మేరకు గని మేనేజర్ శ్రీ జాకీర్ హుస్సేన్ గారి ఆధ్వర్యంలో గత నెల 29. 10.24 కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ రాని గైర్హాజరవుతున్న ఉద్యోగుల ను ఎంపిక చేసుకొని గని మేనేజర్ శ్రీ జాకీర్ హుస్సేన్ గారి చోరువతో వారి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గైర్హాజరు అవుతున్న ఉద్యోగికి అలాగే వారి కుటుంబ సభ్యులకు విధులకు హాజరు కాకపోవడం వల్ల నష్టాలను సవివరంగా వివరించడం జరిగింది. క్రమం తప్పకుండ విధులకు హాజరు కానీ కార్మికులు సంస్థ నిబంధనలను ఉల్లంగిస్తే చర్యలు తీసుకునే ఆవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ద్వారా కార్మికులు తమ భాద్యతను గుర్తించి సంస్థ అభివృద్ధి కి తోడ్పడే ల నడుచుకోవాలనీ తెలిపారు . ఈ కార్యక్రమలో వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, గుర్తింపు సంఘ పిట్ సెక్రెటరీ శ్రీ దోర్నాల తిరుపతి, ప్రాతినిద్య సన్నఘ పిట్ సెక్రెటరీ శ్రీ చుంచుల గట్టు రాజు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్‌తో వ్యాధిని అరికట్టవచ్చు

*జనగామ టౌన్, నవంబరు 7 ప్రభాతవార్త :*




చిన్నపిల్లలు యువకులకు ముందస్తు వ్యాక్సినేషన్ చేయడం వల్ల టైఫాయిడ్ లాంటి వ్యాధులను అరికట్టవచ్చునని చిల్డ్రన్ స్పెషలిస్ట్ సీనియర్ డాక్టర్ లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ పి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఏకశిల పబ్లిక్‌స్కూల్ ఆవరణలో లయన్స్‌క్లబ్‌జనగామ ఆబాద్, సురక్ష వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముందు జరిపిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతీ ఒక్కరూ పరిశుద్ధమైన నీరు, ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శిభిరాన్ని ప్రారంభించిన పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ టీకా మందు వితరణ కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా సురక్ష వెల్ఫేర్ సొసైటీతో కలిసి పనిచేస్తూ పాఠశాలల విద్యార్థులకు రాయితీపై వాక్సినేషన్ చేయిస్తున్న ఆబాద్ క్లబ్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో లయన్ చిర్ర ఉపేందర్‌రెడ్డి, రామకృష్ణ, ఆబాద్ క్లబ్ కోశాదికారి పులగం సురేష్, సురక్ష వెల్ఫేర్ సొసైటీ వ్యాక్సినేషన్ వైద్యుడు డా.కార్తిక్, సంతోష్ పాల్గొన్నారు. శిబిరంలో 570మంది విద్యార్థులకు రాయితీపై వ్యాక్సినేషన్ చేసినట్లు సురక్ష వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేటర్ ఆర్.కర్ణాకర్ తెలిపారు.

# సింగరేణి జిఎంకు ఘన సన్మానం

*భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాకు నూతనంగా విచ్చేసిన సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి గారిని బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వి సుజేందర్ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ బ్రాంచ్ నాయకులు రాసకట్ల నరసింగరావు పాండ్రాల మల్లేష్ పని రమేష్ కొత్తూరు మల్లేష్ రాసకట్ల సాగర్ కే భాస్కర్ అల్లం శీను అన్నం శీను రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# గ్రూప్ 3 పరీక్షా నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జిల్లాలో కేంద్రాల ఏర్పాట్లు, సెక్యూరిటీ, పరీక్షా విధానం మరియు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ నెల 17, 18 తేదీల్లో జరుగనున్న పరీక్షకు 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరీక్ష పర్యవేక్షణ కో ఆర్డినేటర్ వెంకన్న, అదనపు కో ఆర్డినేటర్ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

**-నిర్మాణపరంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేద్దాం**

**-ఎంఎస్పీ జాతీయనేత మంద కుమార్ మాదిగ**

**-ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ**



*కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త*

సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని ఎంఎస్పీ జాతీయనేత మంద కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ అన్నారు. కాటారం మండలకేంద్రంలోని పంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేవాడన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టీచర్ పోస్టుల్లో 80%పైగా మాలలకే చెందాయన్నారు. రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాలలకు దోచిపెడుతున్నాడన్నారు. తక్షణమే ఉద్యోగాల భర్తీని నిలిపి వేయాలన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని, అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్‌రెడ్డి ఆప్రకటనకు ఎందుకు కట్టుబడి లేదని ప్రశ్నించారు. కమీటీలు, కమీషన్‌ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలన్నారు. అప్పటి వరకు ఉద్యోగ నియామకాలను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నవంబర్ రెండో వారంలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే వనంబర్ 16న మంద కృష్ణ మాదిగ మాదిగల ధర్మయుద్ధ రథయాత్ర ప్రారంభం అవుతుంది, రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు కొనసాగుతుందని, డిసెంబర్ 21న లక్షలాది మందితో హైదరాబాద్లఓ మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. ఈకార్యక్రమాలను జయప్రదం చేయడానికి నాయకులు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మార్పీఎస్, జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ, మున్నూర్ కాపు ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సురన్న, ఎంఎస్పీ జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి, ఎంఎస్పీ భూపాలపల్లి నాయకులు బొల్లి బాపు మాదిగ, గాజుల భిక్షపతి మాదిగ, నోముల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, తిరుపతి, నరేష్, మంథని శ్రీధర్, గద్దల మహేష్, చిన్ని, చిట్యాల సమ్మయ్య, కోటపర్తి శ్రీనివాస్, బొల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు కార్యాలయన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*భూపాల్ పల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కార్యాలయంలో గురువారం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ గా ప్రస్తుతం ముంజల రవీందర్ గౌడ్ వార్డు ప్రజల సౌకర్యం కోసం కార్యాలయంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**-రాష్ట్ర పురపాలకశాఖ సీడీఎంఏ శ్రీదేవిని కలసిన**

**-మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న**

మహబూబాబాద్,నవంబర్7,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న కోరారు. గురువారం రాష్ట్ర పురపాలక శాఖ సీడీఎంఏ శ్రీదేవిని కలసి సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో 7కోట్లతో ఇంటిగ్రేటేడ్ మార్కెట్, వైకుంఠదామాలు నిర్మించి పూర్తి చేయడం జరిగిందని అందులో 3.20కోట్లు స్టేట్ గ్రాంట్ నుండి విడుదల



కానందున మున్సిపాలిటి నిధుల నుండి 1కోటి 90లక్షలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు చెల్లించడం జరిగిందన్నారు. అట్టి నిధులను వీలైనంత త్వరగా మహబూబాబాద్ మున్సిపాలిటికి విడుదల చేయాలని, అలాగే మున్సిపాలికి రావాల్సిన సుమారు 6కోట్ల రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీని విడుదల చేయాలని కోరారు. మున్సిపాలిటి పరిధిలోని ఎస్‌డిఎఫ్ కింద సుమారు 20కోట్ల నిధుల పనులు చేపట్టడం జరిగిందని అట్టి నిదులు కూడా విడుదల కాలేదని వెంటనే విడుదల చేసి మహబూబాబాద్ మున్సిపాలిటి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కంబాలపల్లి పాఠశాల విద్యార్థి

మహబూబాబాద్ రూరల్,నవంబర్7,(ప్రభాతవార్త):



ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి ఖోఖో పోటీలు ఈనెల 6న జరుగగా ఈ క్రీడలో కంబాలపల్లి పాఠశాల విద్యార్థి కారం ముఖేష్ మొదటిస్థానం సాదించారు. ఈ మేరకు ఈ నెల 15,16,17తేదీల్లో తాండూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వరంగల్ జిల్లా నుండి పాల్గొననున్నట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు ఎస్.విష్ణువర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థితో పాటు పిఈటి వెంకటేశ్వర్లును అభినందించారు. అభినందించిన వారిలో ఉపాద్యాయ బృందం ఆర్.శ్రీధర్‌రెడ్డి, ఉప్పలయ్య, సోహెన్, శ్రీనివాసరావు, తిరుపతి, శోభారాణి, సోమేశ్వర్, ఝూన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్, కవిత, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## జీరో దందాల నుండి రైతులను కాపాడాలి

మరిపెడ,నవంబన్7,(ప్రభాతవార్త):



అక్రమ వ్యాపారాలను జీరో దందాల నుండి రైతులను కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం తహశీల్దారు కార్యాలయంలో ఆర్.ఐ శరత్‌కుమార్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో రైతులకు చేతికి వచ్చిన పంట పత్తి, వరి ధాన్యాలను కొంతమంది దళారులుగా మారి పత్తిని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జీరో వ్యాపారం చేస్తూ రూ.6200-6400లకు పత్తిని కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సీపీఐ మద్ధతు ధర 7500ఇవ్వకుండా రైతులను మోసం చేస్తూ, తూకంలోనూ మోసం చేస్తూ అమాయకులైన రైతులను మోసం చేస్తున్నారన్నారు. కొన్ని గ్రామాల్లో ఐకెపి సెంటర్లు లేని చోట వ్యాపారులు ధాన్యం కొనుగోలు కూడా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్ధతుధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. జీరో వ్యాపారులపై తగు చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని కోరారు. నాయకలు ఎం.డి రషీద్, కర్ణ, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేధిక

కురవి,నవంబర్7,(ప్రభాతవార్త):

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతుకిషన్ మానుకోట పార్లమెంట్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ చైర్‌పర్సన్ ఎన్.వి వేణుగోపాలచారి, వరంగల్ టెక్నికల్ రమేష్‌లు మాట్లాడుతూ మా దృష్టికి వచ్చిన విద్యుత్ సమస్యలను సంబందిత అధికారుల ద్వారా వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎఈ శారధ, లైన్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వే బ్రిడ్జి ద్వారా మాత్రమే బియ్యం పంపిణీ చేయాలి

మరిపెడ,నవంబర్7,(ప్రభాతవార్త):



వే బ్రిడ్జి కాంటా ద్వారా మాత్రమే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు అనంతగిరి వెంకన్న అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎం.ఎల్.ఎస్ పాయింట్ ఇంచార్జ్ భూక్య కోటేష్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వే బ్రిడ్జి కాంటా ద్వారా మాత్రమే రేషన్‌డీలర్లకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. కాంట వేయకపోవడంతో డీలర్లకు ఒక్కో 50కిలోల బస్తాకు మూడు నుండి నాలుగు కేజిల బియ్యం తక్కువ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి డిలర్లతో వేలిముద్రలు వేయించుకొని ట్రాక్టర్‌లపై బియ్యం పంపిణి చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డీలర్లకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషన్, రాము, దాసయ్య, వెంకన్న, భద్రయ్య, ఉప్పలయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కంకరబోర్డ్ హైస్కూల్లో చెకుముకి సంబరాలు

మహబూబాబాద్ రూరల్,నవంబర్7,(ప్రభాతవార్త):



జిల్లాకేంద్రంలోని స్థానిక కంకరబోర్డ్ హైస్కూల్లో జన విజ్ఞానవేధిక మండలశాఖ ఆధ్వర్యంలో పాఠశాలస్థాయి చెకుముఖి సంబరాలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం మాలోతు కోట్య, జెవివి సీనియర్ సభ్యులు ప్రతాపని మంగపతిరావులు మాట్లాడుతూ పిల్లలు శాస్త్రీయ విద్యను అలవర్చుకోవడానికి జన విజ్ఞాన వేధిక పనిచేయడం శుభపరిణామం అన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థి దశ నుండి కలిగించేందుకు జెవివి పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పిల్ల ఎదుట పరీక్ష పత్రాలను తెరిపించి పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తడకమల్ల బ్రహ్మం, ఉమాదేవి, మైస నాగయ్య, జిల్లా అధ్యక్షుడు సాహితి శ్రీనివాస్, యాకయ్య, నరేందర్‌రెడ్డి, సునిత, పాఠశాల ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మహబూబాబాద్,నవంబర్7,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి ఉండడంతో ఆసుపత్రి సెక్యూరిటి సూపర్‌వైజర్ కవటం రవి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు మహబూబాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ తెలిపారు. ఆ భౌతికకాయాన్ని మార్చురిలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడు బక్కపలుచగా ఉండి అతని శరీరంపై ఒక షర్టుమాత్రమే ఉన్నట్లు పెర్కొన్నారు. అతని వయసు సుమారు 60సంవత్సరాలు ఉంటుందని, నల్లగా ఉన్నాడని తెలిపారు. ఎవరైనా గుర్తుపట్టినట్లైతే సిఐ ఫోన్‌నెంబర్ 8712656930, టౌన్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656933 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## విద్యాశాఖ ఏకపక్ష నిర్ణయాన్ని ఖండిస్తున్నాం

మహబూబాబాద్ రూరల్,నవంబర్7,(ప్రభాతవార్త):




జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నియామకంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏకపక్ష నిర్ణయాన్ని టిఎస్ యుటిఎఫ్ ఖండిస్తుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి అన్నారు. గురువారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నిర్వహించిన సెక్టోరియల్ అధికారి 2 పరీక్షలో మన జిల్లాలో నలుగురు ఉపాద్యాయులు అర్హత సాదించారని వారిని పరిగణలోకి తీసుకోకుండా పరీక్ష వ్రాయని వారిని ఏకపక్షంగా అకాడమిక్ మానిటరింగ్ అధికారిగా నియమించారని ఆరోపించారు. జిల్లావిద్యాశాఖ అధికారి ఒకరి పేరునే కలెక్టర్‌కు సిఫార్సు చేశారని దీనిని టిఎస్ యుటిఎఫ్ జిల్లాశాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నిబందనలకు అనుగుణంగా, పాదర్శకంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారిని నియమించాలని వారు కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, ఎస్.కె యాకుబ్, నాగమల్లయ్య, సంజీవ, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులను విక్రయించాలి

**-ఎడిఏ శ్రీనివాసరావు**

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్7,(ప్రభాతవార్త):



రైతులకు నాణ్యమైన ఎరువులను మాత్రమే విక్రయించాలని మహబూబాబాద్ ఎడిఏ అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. గురువారం పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందులను ప్రభుత్వం నిర్ణయించిన ఎం.ఆర్.పి ధరలకే విక్రయించాలన్నారు. ఎరువుల దుకాణం లైసెన్స్‌లో వివిధ కంపెనీలకు సంబందించిన 'ఒ' ఫారంలో చేర్చాలని, ఎరువులు వచ్చిన వెంటనే ఈపాస్ మిషన్‌లో నమోదు చేసి అధార్‌కార్డు ద్వారా విక్రయించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి ఉన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏటిడిఓ

బయ్యారం,నవంబర్7,(ప్రభాతవార్త):



మండలంలోని ఇర్సులాపురం గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను గురువారం గిరిజన సంక్షేమ సహాయ అధికారి రాగిని భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 9,10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి మెనూ విషయాలు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీచింగ్ స్టాఫ్ సమావేశం ఏర్పాటు చేసి పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాదించే దిశగా ఉపాద్యాయులు పనిచేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బయ్యారం మండలకేంద్రంలోని పిఎమ్‌హెచ్ బాలుర, బాలికల వసతిగృహాలను తనిఖీ చేశారు. హాస్టల్ వార్డెన్, ఫిజికల్ డైరెక్టర్ లాలు, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ పొలం బాట ప్రత్యేక కార్యక్రమం

నెల్లికుదురు,నవంబర్ 7, ప్రభాతవార్త

వ్యవసాయానికి మెరుగైన విద్యుత్‌ను అందచేయడం,విద్యుత్ ప్రమాధాలను అరికట్టడం కోసం విద్యుత్ డిఈ మధుసూదన్‌తో కలిసి మునిగలవీడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ శాఖ తరుపున పొలం బాట ప్రేత్యక కార్యక్రమాన్ని బుధవారం చేపట్టినట్లు విద్యుత్ ఏఈ భార్గవి తెలిపారు.ఈ సందర్భంగా డిఈ విలేకరులతో మాట్లాడుతూ.... రైతులకు విద్యుత్ ప్రమాధాలు జరుగకుండా అరికట్టెందుకుగాను వ్యవసాయ క్షేత్రాల్లో ఉండే లైన్లు లూజ్



ఉండటం, కిందకు వేలాడుతుండటం,పోల్స్ వంగి ఉండటం, ట్రాన్సుఫార్మర్ వద్ద ఎర్తు సమస్యలు ,ఫ్యూజులు సరిగ్గా లేకపోవడం, లోవోల్టేజీలాంటి ప్రధాన సమస్యలను సంబందిత రైతులను అడిగి డిఈ మధుసూదన్ తెలుసుకుని, సమస్యలను ఉన్నట్లేయితే సరిదిద్ది సమస్యలను తీర్చెందుకు కృషిచేస్తామ న్నారన్నారు .సమస్యలను లైన్‌మెన్ దృష్టికి తీసుకురావాలని, అతను స్పందించకుంటే తక్షణ విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చునని తెలిపారు.

తొర్రూరు వార్త

## పెద్దమ్మతల్లి ఆలయానికి భూమిపూజ

నెల్లికుదురు,నవంబర్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ముదిరాజుల ఆరాధ్యదైవం పెద్దమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణానికి బుధవారం ముత్యాలమ్మ తల్లి దేవాలయం సమీపంలో స్థానికులు,ముదిరాజ్ సంఘ పెద్దలు,సంఘ సభ్యులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు నెల్లికుదురు సొసైటీ అధ్యక్షులు కోల సోమయ్య తెలిపారు. స్థానికులు బీరవెల్లి యాదగిరిరెడ్డి,ఎచ్ వెంకటేశ్వర్లు, ఆకుల వెంకన్న,పి రామచంద్రు,సలుగు బ్రహ్మయ్య ,శ్రీనివాస్, లక్కాకుల సూరయ్య, మద్ది రాజేష్,ఆదిరెడ్డి,మంచాల వెంకటేశ్వర్లు నెల్లికుదురు సొసైటీ కోల సుధాకర్,కోల చంద్రయ్య,కోల యాకయ్య, బత్తిని మల్లయ్య, కోల రాంమూర్తి,కోల వెంకటయ్య,కోల వీరయ్య, కోల వెంకన్న,కోల రాజయ్య,కోల ఉప్పలయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పద్మశాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జగదీశ్వర్

నర్సింహులపేట,నవంబర్ 7, ప్రభాతవార్త



పద్మశాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కొండబత్తిని జగదీశ్వర్ ఎన్నికైనట్లు అసంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ...తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజ్‌కుమార్,జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ,కోశాధికారి పెండెం రమేష్‌లతోపాటు జిల్లా పద్మశాల ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

చిన్నగూడూరు,నవంబర్7,ప్రభాతవార్త



మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వే ప్రారంభమైంది. చిన్నగూడూరు మండలంలో 43బ్లాక్‌లలో 39మంది కుల సర్వే చేస్తుండగా 4గురు సూపర్‌వైజర్లు తో కుటుంబాల వివరాలు సేకరించడం జరుగుతుంది. ఈ నెల 9నుండి కుటుంబ సభ్యుల వివరాలు సేకరణ జరుగనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలందరు సర్వేకు సిబ్బంది వచ్చినసమయంలో వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భాగంగా గురువారం మండల అభివృద్ధి అధికారి రామారావు, తహశీల్దారు మహబూబ్‌అలీలు సర్వే తీరును పర్యవేక్షించారు.

## మూఢ నమ్మకాలను విశ్వసించొద్దు : ఎస్సై

నర్సింహులపేట,నవంబర్ 7, ప్రభాతవార్త



ప్రజలు మూఢ నమ్మకాలను విశ్వసించొద్దని స్థానిక ఎస్సై సురేష్ అన్నారు.మండలంలోని రామన్నగూడెం గ్రామంలో పోలీసు కళాజాగృతి కళాబృందంచే కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కళాప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు.పోలీసుజాత కళాబృందం సభ్యులు ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివిధ అంశాలపై ప్రదర్శన నిర్వహించారు.డబుల్ 100,మూఢనమ్మకాలు,సిసి కెమరాల ఉపయోగాలు,చైన్‌స్నాచింగ్,సైబర్ నేరాలు,యువత మద్యం మత్తుతో తమ జీవితాలను నాశనం చేసుకొవద్దని పలు విషాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

### -గార్ల,బయ్యారం సిఐ రవికుమార్

బయ్యారం,నవంబర్7,ప్రభాతవార్త:



మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గార్ల, బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ హెచ్చరించారు. గురువారం ఇల్లందు ప్రధాన రహదారి సత్యనారాయణపురం క్రాస్‌రోడ్డు వద్ద వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. నెంబర్‌ప్లేట్స్ లేని, హెల్మెంట్ లేని 50మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆరుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యంమత్తులో వాహనాలను నడపడం వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. మద్యం మత్తు, అన్‌ఫిట్ డ్రైవింగ్ చట్టానికి విరుద్ధం అన్నారు. మద్యపానాన్ని నియంత్రించడం, రోడ్డుభద్రతపై అవగాహన పెంచడం అత్యంత అవసరం అన్నారు. ఈ వాహనతనిఖీల్లో ఎస్సై తిరుపతి, జీనత్‌కుమార్, గార్ల,బయ్యారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విద్యాలక్ష్మి పథకం హర్షనీయం

నర్సింహులపేట,నవంబర్ 7, ప్రభాతవార్త



ప్రధానమంత్రి విద్యాలక్ష్మి పథకానకు కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలుపడంతో తెలంగాణ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు డోర్నకల్ నియోజకవర్గ బాజప ఇంచార్జీ భూక్య సంగీత అన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినేట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని,దేశ వ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు రూ.7.50ల రుణం లభించనుందని,దానిలో 75% వరకు బ్యాంక్‌లకు కేంద్రప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## వరిధాన్యం బోనస్‌తో రైతుల్లో ఆనందం

నర్సింహులపేట,నవంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం సన్నాలకు రూ.5వందలు బోనస్ ప్రకటించడంతో రైతుల్లో అనందం నెలకొందని జిల్లా నాయకులు వెన్నం రవీందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా సన్నాలకు బోనస్ ఇస్తుందని త్వరలో రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయడంతోపాటు రైతు బంధు అందచేతకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో రైతులకు న్యాయం జరగనుందని తెలిపారు.

## తండ్రికి కూతురు తలకొరివి

ఇనుగుర్తి,నవంబర్ 7, ప్రభాతవార్త

కన్న కూరుతే తండ్రికి తలకొరివి పెట్టిన విషాధ సంఘటన మండలంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే మండలంలోని చిన్ననాగారం గ్రామంలో గుండ్ల వెంకయ్య (70) గత వారం రోజులుగా అనారోగ్యానికి గురై బుధవారం రాత్రి మృతి చెందాడు.మృతునికి బార్యలు కొమురమ్మ,రాజమ్మ ఇద్దరున్నారు.రాజమ్మకు కుమారులు లేకపోవడంతో కన్న కూతురు శృతి గురువారం అంత్యక్రియల్లో పాల్గొని తలకొరివి పెట్టింది.తండ్రికి కూతరు తలకొరివి పెట్టడంతో గ్రామస్తులు,బంధువులు కన్నీరుమున్నీరుగా విలిపించారు.



## పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్

మరిపెడ,నవంబర్7,ప్రభాతవార్త:



తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మరిపెడ మున్సిపాలిటి కేంద్రానికి చెందిన దిగజర్ల శ్రీనివాస్ ఎంపికైనట్లు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత దశాబ్దకాలంగా పద్మశాలి సంఘం అభ్యున్నతి కోసం కృషిచేస్తూ పద్మశాలిల హక్కుల సాధనకు ఎనలేని కృషిచేస్తున్నందుకు శ్రీనివాస్ రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రమేష్ సంఘం మరిపెడ ప్రతినిధులకు, కులస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుండి రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి సంఘం అభ్యున్నతికై కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు శ్రీనివాస్‌ను అభినందించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణ

చిన్నగూడూరు,నవంబర్7,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జన విజ్ఞానవేధిక మండలశాఖ ఆధ్వర్యంలో 8,9,10వ తరగతి విద్యార్థులకు పాఠశాలస్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.రవికుమార్ తెలిపారు. ఈ పరీక్షల్లో మొదటిర్యాంక్ సాదించిన విద్యార్థులు నవంబర్ 21న జరిగే చిన్నగూడూరు మండలస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి కమిటీ సభ్యులు చక్రధర్, కన్వీనర్ సుగుణాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## పుషా క్రీడలో జాతీయస్థాయికి ఎంపిక

కేసముద్రం, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని కల్వల ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థిని భూక్య కావ్యశ్రీ జాతీయస్థాయి పుషా క్రీడలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం బండారు నరేందర్ తెలిపారు. అదేవిధంగా 70 కేజీల విభాగంలో జాటోతు బన్నీ రాష్ట్రస్థాయిలో వెండి పతకం సాధించినట్లు తెలిపారు. కేసముద్రంలో ఈనెల 2 నుండి 4 వరకు నిర్వహించిన 68వ రాష్ట్రస్థాయి పుషా క్రీడల్లో కల్వల పాఠశాల నుండి పాల్గొన్న కావ్యశ్రీ, బన్నీలు వరసంగా బంగారు, వెండి పతకాలు గెలుచుకున్నారని, బంగారు పతకం గెలుచుకున్న కావ్యశ్రీ ఈనెల 22 నుండి 26 వరకు జమ్ములో జరిగే జాతీయ పుషా క్రీడల్లో పాల్గొననుందని తెలిపారు. విజేతలుగా నిలిచిన ఈ ఇద్దరు విద్యార్థులను ఎఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డితో పాటు గ్రామస్తులు, ఉపాధ్యాయ



బృందం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి కొప్పుల శంకర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌కు బాలోజి

కేసముద్రం, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని కల్వల టిజిఎంఎస్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థి బి బాలోజి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి నవీన్, పిడి లలిత తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలోజి గత నెల 25న హన్మకొండ జెఎన్ఎస్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈనెల 8 నుండి మూడు రోజుల పాటు మంచిర్యాలలో జరిగే ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో బాలోజి పాల్గొననున్నట్లు తెలిపారు. ఈమేరకు గురువారం ఆ కళాశాల ప్రాంగణంలో



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలోజిని ఉపాధ్యాయ బృందం అభినందించింది.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు

మల్హర్ రావు, ప్రభాతవార్త:

మండలంలోని కొండం పేట గ్రామపంచాయతీ పరిధిలో తాడిచర్ల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని, సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు రకం, సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ ఆఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని పేర్కొన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలని అన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. విక్రయాల్లో తీసుకోవాల్సిన నాణ్యత ప్రమాణాలపై రైతులకు వివరించాలని, రైతుల కోసమే మనం ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు. రైతులు విక్రయాలకు వచ్చేతప్పుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్ జిరాక్స్ కాపీలను వెంట తెచ్చు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యచరణ అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఖమ్మం జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వేయింగ్, తేమ పరిశీలించే పరికరాలు, టార్ఫాలిన్లు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. మన జిల్లా సరిహద్దులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు 24 గంటలపాటు తనిఖీ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వ్యవసాయ అధికారులు వారి పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, దిగుబడి వివరాలను ధ్రువీకరణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. అత్యవసర సమయాల్లో దాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎస్పో శ్రీనాథ్, డిఎం కనక శేఖర్, డీసీవో వాలియా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు, సొసైటీ డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా భద్రకాళి చెరువు నీరు విడుదల కలెక్టర్ ప్రావిణ్య

ప్రభాతవార్త సుబేదారి:

భద్రకాళి చెరువు నీటిని సాఫీగా విడుదల చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులకు ముందస్తు చర్యలలో భాగంగా శుక్రవారం నుండి చెరువు నీటి విడుదల నేపథ్యంలో గురువారం హనుమకొండ కాపువాడ సమీపంలో ఉన్న భద్రకాళి చెరువు మత్తడితో పాటు కాపువాడ వద్ద ఉన్న నీటి కాలువ, ఎస్టిపి కోసం రెడ్డి పురం జంక్షన్ ప్రాంతంలో గతంలో సాగునీటిపారుదల శాఖ కెనాల్ కోసం మట్టి తీసిన ప్రాంతాన్ని, హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలోని పెద్ద చెరువును హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులతో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నీరు విడుదలకు సంబంధించిన పలు అంశాలపై సాగునీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మీడియాతో మాట్లాడుతూ నగరంలోని భద్రకాళి చెరువు పూడికతో నిండిపోయిందని, దీంతో నీటి నిల్వ సామర్థం తగ్గిపోతూ వస్తుందని..ఇదే విషయం హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రులు పాల్గొన్న సమావేశంలో వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. దీంతో భద్రకాళి చెరువు పూడికతీత పనులు, చెరువు చుట్టూ ఇతర అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఆదేశాలు అందినట్లు తెలిపారు. భద్రకాళి చెరువులో పూడికతీత పనులను చేపట్టేందుకు ప్రస్తుతం చెరువులో ఉన్న నీటిని మత్తడి ద్వారా ప్రతిరోజు విడుదల చేయనున్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువు నీరు నగరంలోని కాల్వ ద్వారా హస న్ పర్తి మండలం నాగారంలోని పెద్ద చెరువుకు చేరుతుందన్నారు. ఒకవేళ నాగారం చెరువు భద్రకాళి చెరువు నుండి వచ్చే నీటితో నిండినట్లయితే ఇప్పటివరకు ఏ విధంగానైతే మత్తడి నుండి కింది ప్రాంతానికి వాగు ద్వారా ఏ విధంగా అయితే వెళ్తుందో అలాగే వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కల్వర్టుల వద్ద, కాల్వలలో చెత్త చెదారం, ఇతర ఎలాంటి అడ్డంకులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భద్రకాళి చెరువు నీటిని పెద్ద మొత్తంలో కాకుండా తక్కువ పరిమాణంలో శుక్రవారం నుండి విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. చెరువు పూడికతీత అనంతరం రానున్న రోజుల్లో బొంది వాగు ప్రాంతం నుండి మురుగునీరు చేరకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇచ్చారని పేర్కొన్నారు.




## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన అన్న అనూష పేరు మీద సిఎం సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి గురువారం అందజేసారు. బొల్లెపెల్లికి చెందిన అన్న అనూష అనారోగ్యంతో కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుంటూ మృతి చెందగా సిఎంఆర్ఎఫ్ నుండి ఆమెకు మంజూరైన రూ.45వేల ఆర్థికసహాయ చెక్కును గురువారం పిఎసిఎస్ కార్యాలయం వద్ద అనూష తల్లి అన్న లక్ష్మీకి అందజేసారు. ఈ కార్యక్రమంలో చల్ల వెంకట్‌రెడ్డి, అన్న వెంకన్న, బట్టు సారయ్య, మాజీ ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల డిఎంగా వెంకట్రాంనర్సయ్య

కేసముద్రం, నవంబర్ 7, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణి విభాగం జిల్లా మేనేజర్‌గా మండలంలోని విలేజి కేసముద్రం హైస్కూల్ హెచ్ఎం చీకటి వెంకట్రాంనర్సయ్య గురువారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇదే పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వహించిన కొత్త జగన్మోహన్‌రెడ్డి ఈ పదవిలో కొన సాగగా ఆయన పదవి విరమణ చేయడంతో ఆ భాధ్యతలను వెంకట్రాంనర్సయ్య స్వీకరించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వుల మేరకు ఆయన ఈ భాధ్యతలు చేపట్టారు.

## సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

కేసముద్రం, నవంబర్ 7, ప్రభాతవార్త



విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, మూఢ నమ్మకాలు, చేతబడుల వంటి అపోహలను విడానాడాలని కేసముద్రం ఎమ్మీఓ కాలేరు యాదగిరి అన్నారు. మండలంలోని కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించగా సదరు ప్రశ్నాపత్రాలను ఎమ్మీఓ విడుదల చేసి మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉంటే గ్రామాలలో నెలకొని ఉన్న మూఢాచారాలు, నమ్మకాలను రూపుమాపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బండారు నరేందర్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రైతులకు కనీస మద్దతు ధర చెల్లించెందుకే కొనుగోలు కేంద్రాలు

### రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



రైతులకు కనీస మద్దతు ధర చెల్లించేందుకు సీసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం కాటారం మండలం, కాటారం గ్రామంలో సీసిఐ ఆధ్వర్యంలో మీనాక్షి ఆగ్రో కాటన్ కాటన్ మిల్లును ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. మన దేశంలో చాలామంది రైతులు పత్తి పండిస్తున్నారని, తద్వారా పెద్ద ఎత్తున పత్తి సాగువుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇంపోర్ట్ చేయడం వల్ల ధర తగ్గి రైతులకు ఇబ్బంది జరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. రైతులకు అన్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఇంపోర్టును పూర్తిస్థాయిలో బంద్ చేయాలని ఆయన తెలిపారు. రైతులు మద్దతు ధర కల్పించాలని పెద్ద ఎత్తున దరఖాస్తులు ఇస్తున్నారని తెలిపారు. 7521 రూపాయలు క్వింటాలకు తీసుకునే తరుణంలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మార్కెటింగ్ అధికారి కనక శేకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన



రాయపర్తి, నవంబరు 7 ప్రభాతవార్త :

పెర్కవేడు నుంచి అన్నారం షరీఫ్ వరకు రూ.7కోట్లతో రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, వరంగల్ ఎంపీ కావ్యతో కలిసి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేవారు. ఈసందర్బంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలను చేయని అభివృద్ధి పనులను నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని లింకు రోడ్స్ నిర్మాణం చేపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ రాజ్యంగా అందే సంక్షేమ ఫలాల ఉద్దేశమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సకాలంలో మాఫీ చేశామని ధైర్యంగా చెబుతున్న ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో ప్రభ్తువ విప్ రామచంద్రనాయక్, మండల తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, ఎంపీడీవో జి.కిషన్, పీఆర్ఏఈ కిరణ్‌కుమార్, డీఈలు, ఏఈలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు, డైరెక్టర్ పెండ్లి మహేందర్‌రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, సిరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఉల్లెంగల యాదగిరి, ఎస్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి.అ్రపోచ్‌ఖాన్, యూత్ అధ్యక్షులు ఎండి.మహమూద్, మహిళా మండల అధ్యక్షురాలు ఊగ మునిత, గ్రామశాఖ అధ్యక్షులు తీగల సాయిలు, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ఇళ్ల గుర్తింపు తర్వాతనే సర్వే ఉంటుంది

### ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాల సేకరణ చేస్తారు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి

సమగ్ర సర్వేలో ముందు ఇళ్ల గుర్తింపు తర్వాతే సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ చేస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం మల్హర్ మండలం, కొయ్యూరులో కటకం శ్రీనివాస్ ఇంటిలో చేస్తున్న సేకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే జిల్లాలో బుధ వారం ప్రారంభమైందని, ప్రతి ఇంటికి ఎన్యూమరేటర్లు వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారని ప్రజలు సహకరించాలని తెలిపారు. ఎన్యూమరేటర్లు ఇళ్ల గుర్తింపు ప్రక్రియ చేపట్టి సర్వే స్టిక్కరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లకు సర్వే చేయాల్సిన ఇళ్లను కేటాయించామని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉదయం తరగతులు బోధించి మధ్యాహ్నం తర్వాత సర్వేలో పాల్గొననున్నారని అన్నారు. జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలు, ఒక మున్సి పాలిటీల పరిధిలోని ఇండ్లను ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో 150 ఎన్యూమరేషన్ బ్లాకులు ఉన్నాయని, బుధవారం వరకు 68 ఇండ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన ఇండ్లు సర్వే నేటితో పూర్తి అవుతుందని తెలిపారు. మండలంలోని 15 గ్రామ పంచాయతిల్లో గణన ప్రక్రియ ప్రారంభం అయినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ముందుగా కుటుంబాలు, గృహాల సంఖ్య వంటి వివరాల సేకరణకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు 933 ఎన్యూమరేషన్ బ్లాక్ (ఈబీ)లను గుర్తించామని తెలిపారు. సర్వే తదుపరి డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన కంప్యూటర్లు అందుబాటులో ఉంచుకోవడం తో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ను సిద్ధం చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన కంప్యూటర్లు ప్రభుత్వ కార్యాలయాలు నుండి తీసుకోవాలని తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### రెండో రాజధానిగా ఓరుగల్లు

### డిసెంబర్ లోపు పూర్తి రుణమాఫీ

నెల్లికుదుర(తొర్రూరు),నవంబర్ 07,ప్రభాతవార్త



ప్రతి పేదవారి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.గురువారం తొర్రూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటి పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ విశ్రాంతి భవనం నుండి మంత్రికి స్వాగతం పలుకుతూ వ్యవసాయ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మార్కెట్ చైర్మన్‌గా హనుమాండ్ల తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ గుగులోత్ భట్టునాయక్,డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ తో కలిసి మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ,ఉచిత విద్యుత్,బస్సు సర్వీసులను అందజేస్తున్నామని అన్నారు.7.19 లక్షల కోట్లు అప్పు ఉన్నప్పటికి రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా రైతు సంక్షేమం కోసమే ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.పది ఏండ్లలో చేసిన అప్పుకు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షపార్టీ బదనాం చేసు ందని విమర్శించారు.నెల రోజులో ప్రతి ఒక్కరికి స్మార్ట్‌కార్డు అందజేస్తామని అదే ప్రభుత్వ ప్రథకాలకు అర్హత కార్డుగా ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు.18 లక్షల కోట్లతో రైతుకు రుణమాఫీ చేసామని డిసెంబర్ నెలలో మిగత 13 వేల కోట్లతో పూర్తి రుణమాఫీ చేస్తామని ప్రతిపక్షాలు చేసే మాటలు రైతులు నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి భరోసా ఇచ్చారు.రాష్ట్ర రెండోవ రాజధానిగా ఒరుగల్లు పట్టణ కేంద్రాన్ని అతిత్వరలో చేస్తామని మామునూరు విమానాశ్రయాన్ని వినియోగంలోకి తీసుకొస్తామని తెలపారు.నెల రోజుల్లో ధరణి ప్రక్షాళన చేస్తామని ఎట్టి పరిస్థితుల్లో రైతుబంధు తీసివేయ్యమని రైతులకు హామీ ఇచ్చారు. పేద విద్యార్థుల కోసం 40 శాతం మెస్ చార్జీలు పెంచామన్నారు.దీపావళి తర్వాత బాంబులకు ఎందుకు ఉలికిపడుతున్నారని గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తరుముకున్నట్లు ఉందని విమర్శించారు.బాంబులేవి అంటున్నా వారికి టపాసుల శబ్దం వినపడడం లేదా చట్టం తన పని తాను చేసుకుంటు పోతుందని అన్నారు.తప్పు చేసామని అనుకుంటే సరెండర్ కావాలని సూచించారు.దొంగ చాటుగా ఎవరి కాళ్ళు పట్టుకోలేదని పట్టుకోవాల్సి నవసరం లేదని కేటిఆర్ తెలుసుకోవాలన్నారు.నీ తండ్రి కాళ్ళు లక్షలాది కార్యకర్తల సమక్షంలో గౌరవంగా మొక్కిన నాకు నమ్మించి తడిగుడ్డతో గొంతు కోసిన చరిత్ర మీదని విమర్శించారు.పదవి పోవడంతో పాద యాత్రలు అంటూ తిరుగుతున్నారని పదేళ్లలో ప్రజలు మీ కార్యకర్తలు నాయకుల సమస్యలు గుర్తుకు రాలేదా?అని అన్నారు.పదేళ్లలో పింకు బినామీల పేరుతో సంపాదించుకున్నదాట్లో సమస్యలున్న గ్రామ పంచాయతీలు కోటి,రెండుకోట్లు డబ్బులిచ్చి శుద్ధి చేసుకోవాలని హితవు పలికారు.

-ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను త్వరలో ప్రారంభిస్తామని గ్రామ సభల ద్వార లబ్ధిదారులను ఎంపిక చేసి ఇస్తామని తెలిపారు.ఈ 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టించి చూపుతామని తెలిపారు.11 నెలల కాలంలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన గణత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.ప్రతి పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.అనంతరం వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార క్రమంలో ఎంపీలు బలరామ్‌నాయక్, కడియం కావ్య,ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్,వ రాజీ ఎంపీ రవీంద్రనాయక్,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝన్సీ రాజేందర్ రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య,మార్కెట్ పాలక వర్గం మూడు మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### - 9,10తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, నవంబరు 7 ప్రభాతవార్త :

ఓటరుజాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 క్యాంపెయిన్‌ను అర్హులైన జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. 18సంవత్సరాలు నిండిన వారు లేదా జనవరి 01, 2025నాటికి 18సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. కొత్త ఓటరుగా నమోదుకు ఫారం-6, జాబితాలో అభ్యంతరాలకోసం ఫారం-7, ఓటరు వివరాల్లో సవరణలు చేయడానికి ఫారం-8(ఇంటి చిరునామ మార్పు, సవరణలు, కొత్త ఎపిక్, దివ్యాంగులుగా గుర్తింపు మొదలైనవి) చేసుకోవడానికి ఆయా దరఖాస్తుఫారాల ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.



-ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలు..: ఈనెల 9, 10తేదీలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలను సరిచేసుకోవడం లేదా కొత్త ఓటరుగా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరుగా నమోదు చేసుకునేందుకు వెబ్‌సైట్‌లు, లేదా ఓటరు హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరుగా సులభంగా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.